జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 07, డిసెంబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విశాఖ పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

పుష్ప విలాపం

# ఆడు మగాడ్రా బుజ్జీ!




- బెనిఫిట్ షోలపై కోమటిరెడ్డి ఉక్కుపాదం
- ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతుల రద్దు
- 'సినిమా'పై కోమటిరెడ్డి కొరడా
- బడా బాబులకు సర్కారు సత్తాచూపిన సచివుడు
- ఇన్నేళ్ల పాలనలో 'పవర్' చూపిన మొనగాడు
- నాగార్జున అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసిందీ కోమటిరెడ్డే
- మిగిలిన మంత్రులకు అ దమ్మేదీ?
- 'పరిశ్రమ' పెద్దలకు షాకిచ్చిన కోమటిరెడ్డి
- కోమటిరెడ్డి నిర్ణయాన్ని మెచ్చుకుంటున్న నెటిజనులు
- బెనిఫిట్ షోలకు హీరోలెందుకున్న కోమటిరెడ్డి ప్రశ్నను సమర్థిస్తున్న సోషల్‌మీడియా సైనికులు
- 'పుష్ప'విలాపం ఖరీదు కేవలం 25 లక్షలేనట
- మరణానికి ఖరీదు కట్టిన అల్లు అర్జున

మహానాడు ఫోకస్



(మార్తి సుబ్రహ్మణ్యం)

సినిమా పరిశ్రమ అంటే కనిపించని నాలుగో సింహం లాంటిది. అంటే పోలీసు అని కాదు అర్థం. తెరవెనుక కనిపించని బలమైన సింహాలుండే గ్లామర్ పరిశ్రమ అని! సీఎం నుంచి కార్పొరేటర్ల వరకూ అంతా సినీ పెద్దలకు సలాము చేసి గులా ములయ్యేవాళ్లే. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు దొరకని సీఎంల దర్శనం, సినిమావాళ్లకు సుల భంగా దొరుకుతుంది. వారిని సీఎంలు కార్లదాకా దిగబెట్టివచ్చే కాలమిది. సినిమా వాళ్లపై కేసులు పెట్టాలంటే, సీఎం లెవల్లో నిర్ణయం జరగాలి.

అలాంటి పవర్‌ఫుల్ పరిశ్రమకు షాకిచ్చిన సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పుడు అసలైన హీరోగా అవతరించారు. ఇకపై నగరంలో బెనిఫిట్ షోలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి.. 'వెన్నుముక' ఉన్న మంత్రిగా నిరూపించుకున్నారు. నిజానికి దానికి చాలా సాహసం కావాలి. అది కూడా ముఖ్యమంత్రి అనుమతితో సంబంధం లేకుండా చేసిన ప్రకటన మరి! ఇలాంటి వెన్నుముక ఉన్న మంత్రులనే ప్రజలను కోరుకునేది. దానికి కోమటిరెడ్డిపై సోషల్‌మీడియాలో కురుస్తున్న ప్రశంసల జల్లే సాక్షి. ఎంతోమంది మంత్రులు ఆయా శాఖలకు నాయకత్వం వహిస్తున్నారు. మరి ఇలాంటి దమ్మున్న నిర్ణయాలు తీసుకునే మంత్రులేరీ?

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప-2 సినిమా దుమ్మురేపుతోంది. హీరో అల్లు అర్జున్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. 1800, 500 రూపాయలు పెట్టి మరీ సినిమా చూస్తున్నారు. సంతోషం. దానివల్ల నిర్మాతకు లాభమే. పైగా రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అ'ధన'పుషో, అ'ధన'పు రేట్లకు అంగీకరించాయి కాబట్టి, ప్రేక్షకుల జేబులకు వీలైనంత ఎక్కువ చిల్లు పడింది. మాననీయ హైకోర్టు న్యాయమూర్తి కూడా, ఈ సమయంలో సినిమాను అడ్డుకోలేమని విచారణ సమయంలో తేల్చిచెప్పారు. సరే. ఏదేతైనేం. పుష్ప సినిమా రిలీజయి, కలెక్షన్లలో ఎక్కడా 'తగ్గేదేలే' అంటోంది.

కానీ ఎంకిపెళ్లి సుబ్బిచావుకొచ్చినట్లు.. పుష్ప సినిమా బెనిఫిట్‌షో, ప్రేక్షకుల చావుకొచ్చి పడటమే విషాదం. వివాదం కూడా! హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో, పుష్ప బెనిఫిట్ షో చూసేందుకు వచ్చిన ఓ కుటుంబంలో విషాదానికి ఆ సినిమా కారణమయింది. ఒక ఇల్లాలు ఆ తొక్కిసలాటలో మరణించింది. అసలు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వంటి కిటకిటలాడే ప్రాంతంలో ఇలాంటి బెనిఫిట్ షోలు, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించడమే దారుణం. దానికి అనుమతులున్నాయా లేవా అన్నది చూడకపోవడం, మెడమీద తలలేని పని. పోనీ షోకు పెద్ద తలలు వస్తున్నాయని తెలిసీ, తగిన బందోబస్తు చేయకపోవడం.. థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుల సంఖ్యను ముందుగా అంచనా వేసి,



అందుకు తగిన భద్రతను ఏర్పాటుచేయకపోవడం పోలీసుల తప్పు. అసలు సంధ్య థియేటర్‌లో జరిగిన షోకు, పోలీసుల అనుమతి ఉందా? లేదా? థియేటర్ యాజమాన్యం పోలీసుల అనుమతి కోరిందా? లేదా? అన్నదే ప్రశ్న. ఇప్పుడీ యవ్వారం జాతీయ మానస హక్కుల కమిషన్‌కు చేరింది.

ఇదే సినిమా ఫంక్షన్‌ను నగరంలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో నిర్వహించారు. దానికోసం ట్రాఫిక్ పక్కదారి పట్టించారు. ఫలితంగా ఆరోజు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించి, జనం నానా చావు చావాల్సి వచ్చింది. దాదాపు 100మంది పోలీసులు ఆ ఫంక్షన్‌కు బందోబస్తుకు వచ్చారంటే, పోలీసుశాఖ ఎవరి సేవలో మునిగింది? పోనీ నిర్వహకుల నుంచి యోజర్‌చార్జీలు వసూలు చేశారా?

మిగతా.. 2లో


03 'రేషన్' సిట్‌లో వైసీపీ భక్త డీఎస్పీ


03 రిలీజ్ ద కంటైనర్!



04 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం


06 రూ.200 కోట్ల విలువైన భూములు పెద్దిరెడ్డి కబ్జా!


04 హైదరాబాద్‌పై కుట్రలు సాగనివ్వం


07 సాయి రెడ్డి.. ఇప్పుడు చెప్పండి.. ఎవరు ఎవరి బినామీ?

## టెక్నాలజీ - ఇన్నోవేషన్‌పైనే ఫోకస్

- అవే అభివృద్ధికి ప్రధాన వనరులు
- నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యం
- డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాఖపట్నం,మహానాడు: అత్యాధునిక సాంకేతికత – ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం.. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వ హించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు. ఇంకా ఏమన్నారంటే.....

1996లో ఐటీ గురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి




అంచనాలు లేకపోయినప్పటికీ ముందుచూపు వల్లే ఆ రంగంలో మేటిగా నిలిచాం. నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం. నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీయుల్లో

మిగతా.. 2లో

## ఇకపై ఏ సినిమా బెనిఫిట్ షోకు అనుమతులు ఇవ్వం

- 'పుష్ప'-2 బెనిఫిట్‌షోలో ఒక ప్రాణం పోవడం బాధించింది
- హీరోలు అలాంటి టైంలో వెళ్ళడం కరెక్టేనా?
- మనిషి ప్రాణం తీసుకొస్తారా?
- బాధితులకు 25 లక్షలు ఇవ్వాలి
- బెన్‌ఫిట్‌షోల వల్ల శాంతిభద్రతలకు విఘాతం
- తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్,మహానాడు: ఇకపై ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోకు అనుమతులు ఇవ్వబోమని తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. నగరంలో బెనిఫిట్ షోలు వేయడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కోమటిరెడ్డి అన్నారు. కుటుంబంతో కలిసి సరదాగా సినిమా చూసేందుకు వచ్చిన వారు తమ కుటుంబ సభ్యురాలిని కోల్పోవడం తనను ఎంతో బాధించిందని చెప్పారు. హీరోలు అలాంటి టైంలో వెళ్ళడం కరెక్టేనా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై చట్ట పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రేవతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన ఘటనపై హీరో కానీ చిత్ర యూనిట్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. మనిషి ప్రాణం తీసుకొస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం

మిగతా.. 2లో



## దుబాయ్, సింగపూర్ తరహా హైదరాబాద్‌లో షాపింగ్

- తమిళనాడు తరహా ఆటోమొబైల్ పరిశ్రమ
- ఫ్యూచర్ సిటీలో మెగా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
- టూరిజం పాలసీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్,మహానాడు: గత 10 యేళ్లలో తెలంగాణకు ప్రత్యేక టూరిజం పాలసీ తయారు చేయలేదు. దుబాయ్, సింగపూర్, చైనా దేశాలను అధ్యయనం చేయాలి. దుబాయ్, సింగపూర్ తరహా షాపింగ్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ వాతావరణం 365 రోజులు బాగుంటుంది. దానికి అనుగుణంగా టూరిజాన్ని అభివృద్ధి చేయాలి.

మిగతా.. 2లో

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయాలన్న సోయి కూడా లేదు

- రేవంత్ ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా? ద కాంగ్రెస్ తల్లి విగ్రహమా?
- ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ వారసత్వాన్ని లెగసీని సమాజానికి తెలవద్దని దురుద్దేశంతోనే అంబేద్కర్ వ్యతిరేక ఆలోచన విధానంతోనే ఆయన వర్ధంతి నిర్వహించడం లేదు
- కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?
- ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించబడిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది?
- తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది?
- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్,మహానాడు: బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు

మిగతా.. 2లో





## హోమ్ గార్డుల దినభత్యం రూ.921 నుంచి రూ.1000కి పెంపు

- సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేక శిక్షణ
- డ్రగ్స్ కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చేయాలి
- హోంశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కొనసాగుతోంది. బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని రాష్ట్రంలో కొనసాగిస్తున్నాం.

అంబేద్కర్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించాం. ఒకనాడు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు పని చేసే పరిస్థితి. కానీ ఈ ఏడాది కాలంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి,

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, డిసెంబర్ 2024 ||




పాడేరులో శుక్రవారం మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి గారు స్వాగతం పలికారు. ముందుగా పాడేరు ఘాట్లోని మోదకొండమ్మ అమ్మవారి పాదాలు దర్శించుకున్నారు. అనంతరం మినుములూరులో స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖాముఖి కార్యక్రమం పాల్గొని స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

### ఇకపై ఏ సినిమా బెనిఫిట్ షోకు
## అనుమతులు ఇవ్వం

ఎమొదటి పేజీ తరువాయి..

చేశారు. వేలకోట్ల కలక్షన్స్ అని చెప్తున్నారు కదా.. బాధితులకు 25 లక్షలు ఇవ్వాలని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సినిమా హీరోకి , ప్రొడ్యూసర్స్‌కు చెప్తున్న. వాళ్ళని ఆదుకోండి అని సూచించారు. కాగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ తాజా చిత్రం 'పుష్ప-2' బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిస లాటలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ తాజా చిత్రం 'పుష్ప-2'కు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు బెనిఫిట్ షోలకు అనుమతులు ఇచ్చాయి.

## ఆడు మగాడ్రా బుజ్జీ!

మొదటి పేజీ తరువాయి..

ఒక ప్రైవేటు ఫంక్షన్ కోసం ప్రజలు ఎందుకు ఇబ్బంది పడాలి? అందుకు ప్రభుత్వం వారిని ఎందుకు అనుమతించాలి? నగరానికి చివరలో ఏ పొలాల్లోనే సినిమా ఫంక్షన్లు చేసుకోవచ్చు కదా? ఈ బరితెగింపేమిటి? అందుకు పాలకుల ప్రోత్సాహమేమిటి? సినిమా వాళ్లంటే ఎందుకంత ప్రేమ? సినిమా వాళ్లు ఎన్ని అడ్డగోలు పనులు చేసినా పట్టించుకోరా? అన్నది పాలకులపై పాలితులు సంధిస్తున్న ప్రశ్న.

సరే.. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందిన విషాదంపై ఎవరూ స్పందించకపోయినా.. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మాత్రం కదిలించడం గొప్ప విషయం. ఆఫ్టరాల్ ఒక సినిమా.. మనిషి జీవితాన్ని కబళించడంపై సచివుడు సీరియస్ అయ్యారు. పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకువస్తారా? అంటూ సినిమా కంపెనీపై కన్నెర్ర చేసిన తీరు అభినందనీయం.

"అసలు హీరోలు ఆ టైమ్‌లో థియేటర్‌కు వెళ్లడం కరెక్టేనా? ఈ ఘటనపై హీరో గానీ, మేనేజ్‌మెంట్ గానీ స్పందించకపోవడం బాధాకరం. మనిషి ప్రాణం తీస్కొస్తరా? కలెక్షన్లు వేల కోట్లు అంటున్నకదా? చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇవ్వండి. ఇకపై ఎక్కడా సినిమా బెనిఫిట్ షోలకు అనుమతులిచ్చేది లేదు. దానివల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ వస్తోంది"అని సినిమావాళ్లను దులిపేసిన కోమటిరెడ్డి దమ్మును, మనసున్న ప్రతి ఒక్కరూ మెచ్చుకోవలసిందే.

అది కూడా సీఎం అనుమతి లేకుండా మంత్రి చేసిన ప్రకటన ఆయన ఖలేజాను చాటుతోంది. సహజంగా బడా నిర్మాతలతో సర్కారు పెద్దతలలకు లింకులుంటాయి. ముఖ్యంగా ఇలాంటి ప్రకటనలు చేసేముందు మంత్రులు, సీఎంల అనుమతి తీసుకుంటారు. కానీ కోమటిరెడ్డి మాత్రం సీఎం అనుమతి లేకుండానే, బెనిఫిట్‌షోలపై నిషేధం విధించడమే గ్రేట్. ఈ ప్రత్యేక షోలు, టికెట్ల రేట్ల పెంపు వ్యవహారంలో సర్కారే అసలు ముద్దాయి. పాలకులు పర్మిషన్ ఇవ్వక పోతే, పుష్ప బెనిఫిట్ వేసేవారు కాదు. బెనిఫిట్ షో వేయకపోతే, ఆ మహిళ థియేటర్‌కు వచ్చి ఉండేది కాదు. సో.. ఒకరకంగా పాలకులు చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంతో ఉన్నట్లు కనిపిస్తోంది. అదీ మంచిదే!

నిజానికి మంత్రి కోమటిరెడ్డి చేసింది మామూలు సాహసం కాదు. ఆయన ఏకంగా సినిమా లాబీనే ఢీకొన్నారు. ఇంత పెద్ద ప్రకటన ఇవ్వడానికి.. ఇంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం ఆషామాషీ కాదు. స్వాతంత్ర్యం వచ్చి, ఏపీ విడిపోయిన తర్వాత.. విభజిత రాష్ట్రం వరకూ, ఇప్పటిదాకా సినిమా వాళ్ల జోలికి వెళ్లిన సందర్భాలు బహు స్వల్పం.

అప్పట్లో ఎన్టీఆర్-కృష్ణ మధ్య సినిమా-రాజకీయపరమైన ఆధిపత్యపోరు జరిగింది. ఏపీలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు పవన్ సినిమాలకు బెనిఫిట్స్ షో, ఎక్స్‌ట్రా రేట్లకు అనుమతి ఇవ్వలేదు. ప్రభాస్, మహేష్, చిరంజీవి వంటి అగ్రనేతలను చూసేందుకు జగన్ వారిని తన ఇంటికి పిలిపించుకున్నారు. ఏదైనా జగనన్న రూటే వేరు. కొందరికి కొంతమంది మొగ్గుళ్లు సెట్టవుతారు. ఆ ఘటనతో సినిమావాళ్ల కొమ్ములు విరిచిన మొనగాడిగా జగన్‌కు పేరొచ్చింది. అది వేరే కథనుకోండి.

సీనియర్ మంత్రి అయిన కోమటిరెడ్డి సినిమాటోగ్రఫీ శాఖ కూడా నిర్వహిస్తున్నారు. అయితే అప్పట్లో సినీ ప్రముఖులు ఆ శాఖమంత్రులతో బాగా అంటకాగేవారు. వ్యక్తిగత సంబంధాలు కొనసాగించేవారు. మరి కోమటిరెడ్డి మంత్రి అయిన తర్వాత బడా నిర్మాత, దర్శక ప్రముఖులెవరూ కలిసినట్లులేరు. అందరూ నేరుగా సీఎం రేవంత్ రెడ్డితోనే భేటీ అవుతున్నారు.

ఈ క్రమంలో అక్కినేని ఎన్ కన్వన్షన్ అక్రమ కట్టడంపై, మంత్రి కోమటిరెడ్డి స్వయంగా హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దానితో రంగంలోకి దిగిన హైడ్రా, అక్కినేని ఎన్ కన్వెన్షన్ అక్రమ కట్టడాన్ని నిర్దాక్షిణ్యంగా కూల్చేసింది. అసలు అప్పటివరకూ నాగార్జున ఫంక్షన్‌హాల్‌వైపే చూసేందుకు భయపడ్డ అధికారులు, ఏకంగా దానిని కూల్చేయడమే ఆశ్చర్యం. కోమటిరెడ్డి రంగంలోకి దిగకపోతే, నాగార్జున ఆస్తి పదిలంగా ఉండేది. దానితో సినిమాటోగ్రఫీ మంత్రిగా కోమటిరెడ్డి తన సత్తా చాటారు.

మళ్లీ ఇప్పుడు పెద్ద సినిమా నిర్మాతల ఆదాయానికి గండికొడుతూ.. ఇకపై నగరంలో బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదంటూ చేసిన ప్రకటన, జనంలో కోమటిరెడ్డి ఇమేజీని మరింత పెంచేందుకు కారణమయింది. సహజంగా బడా నిర్మాతలు, బడా స్టార్లు మంత్రులను పెద్దగా ఖాతరు చేయరు. వారంతా నేరుగా సీఎంలనే కలుస్తారు. అందుకు అధికారంలో ఉన్న పార్టీల్లోని తన కులం వారినో, మిత్రుల ద్వారానో సీఎంతో భేటీ అవుతుంటారు. కానీ ఇప్పుడు సినిమాటోగ్రఫీ శాఖ సత్తా ఏమిటన్నది కోమటిరెడ్డి రెండోసారి చాటిన తర్వాత.. ఇకపై సినీ పెద్దలు, కోటమిరెడ్డి పట్ల క్రమశిక్షణతో ఉంటారేమో?!

అసలు పెద్ద హీరో సినిమాలకు ప్రత్యేక రాయితీలు ఎందుకివ్వాలన్నది ప్రశ్న. దానివల్ల బడా నిర్మాతల జేబు నింపి ఎవరికి లాభం చేకూరుస్తున్నారు? అందులో సర్కారు పెద్దలు పొందే నజరానా ఎంత? చిన్న సినిమాలకు ఇవ్వని రాయితీలు, వెసులుబాటు బడా హీరోల సిన్మాలకే ఎందుకిస్తున్నారు? అన్న ప్రశ్నలు చాలాకాలం నుంచి వినిపిస్తున్నవే. కానీ ఇప్పటికీ వాటికి సమాధానం దొరకడం లేదు. దొరకదు కూడా! ఒక్కో టికెట్ 1800 రూపాయలకు అమ్ముకోమని చెప్పడమంటే.. జనం జేబులు కొట్టేసుకోమని పాలకులే పర్మిషన్ ఇచ్చినట్లు కదా? అసలు ఇలాంటి విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉండటం అవసరమా? అన్నదే ఇప్పుడు 'పుష్ప విలాపం' మిగిల్చిన ప్రశ్న. సంధ్య థియేటర్ ఘటన నిస్సందేహంగా ఒక సినిమా చేసిన హత్యనే.

తన సినిమాకు వచ్చిన మహిళ మృతి చెందినందుకు పరిహారంగా, హీరో అల్లు అర్జున్ ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ప్రకటించినా.. పోయిన ప్రాణం తెచ్చివ్వగలరా? వందలకోట్ల బిజినెసు చేసుకుంటున్న సినిమా నిర్మాత, ఒక మహిళ ప్రాణానికి కేవలం 25 లక్షల ఖరీదు కట్టడాన్ని సమాజం స్వాగతించాలా? ఇలా అడ్డగోలుగా అనుమతి లేకుండా ప్రీ సినిమా రిలీజ్ ఫంక్షన్లు, బెనిఫిట్ షోలు నిర్వహించి... ఆ నరమేధంలో తెగిపడే తలలకు ఖరీదు కట్టడం ఫ్యాషనయిపోయింది. ఈ పాపం పాలకులదే! అవును.. ప్రేక్షకుల శవాలపై పేలాలు ఏరుకునేందుకు సినీపెద్దలకు, సర్కారు అధికారికంగా ఇచ్చిన లైసెన్సు ఇది! కాదనే దమ్మెవరికుంది? అయినా ఎర్రచందనాన్ని ఎలా స్మగ్లింగ్ చేయాలన్న సినిమాకు అవార్డులు కట్టబెట్టిన పాలకుల ఎదుట ఈ వేదన అరణ్యరోదనే!

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయాలన్న సోయి కూడా లేదు

మొదటి పేజీ తరువాయి..

నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది. మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్ కి నివాళులు కూడా అర్పించలేని ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ ని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడ విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది.

అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది.

పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశాడు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులు మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే ఈ ప్రభుత్వం వారిని పాడే ఎక్కిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైన కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా ఫోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్ లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ , అదే హోదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి.దతమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి. రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేపం బట్టి ప్రతి అంశం పైన ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము.

మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసిఆర్ పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రికి, ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా?. కాంగ్రెస్ తల్లి విగ్రహమా? ... చెప్పాలి. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరు ఒప్పుకోరు.

ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేసినాము.

రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని, తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటీల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరా గాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చినాయా? అనే విషయం ప్రశ్నించిన కేటీఆర్. తెలుగు తల్లిని కన్నడ తల్లిని మార్చనప్పుడు తెలంగాణ తల్లిని మార్చే కుసంస్కారం భావజారిధ్యం రేవంత్ రెడ్డికి ఎందుకు?

కచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్తూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది కచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదు.

## హోమ్ గార్డుల దినభత్యం రూ.921 నుంచి రూ.1000కి పెంపు

మొదటి పేజీ తరువాయి..

పైరవీలకు తావు లేకుండా సమర్థత ఆధారంగా అధికారుల నియామకాలు జరిగాయి. పోలీస్ శాఖలో దాదాపు15 వేల నియామక పత్రాలు అందించాం. పీజీలు, పీహెచ్డీలు చదువుకున్నవారు కూడా పోలీస్ శాఖలో చేరుతున్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ముందుకు వస్తున్నారు.సైబర్ క్రైమ్‌ను నియంత్రించడంతో పాటు డ్రగ్స్‌ను నిరోధించాల్సిన అవసరం ఉంది. డ్రగ్స్ సరఫరా చేసేవారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. బీటెక్, ఎంటెక్ చదివిన వారికి సైబర్ క్రైమ్ లో డాటా అనాలసిస్ చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించండి. రాబోయే రోజుల్లో సైబర్ క్రైమ్ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేక శిక్షణ అందించాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ లోకి డ్రగ్స్, గంజాయి రావాలంటే భయపడేలా పోలీస్ సిబ్బంది కృషి చేస్తున్నారు. తెలంగాణ ప్రతిష్ట మసకబారొద్దు అంటే హైదరాబాద్ లాంటి మహానగరంలో డ్రగ్స్ , గంజాయి లాంటివి కనిపించొద్దు. స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ సంబంధిత వాటిని గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. పోలీసులు యాజమాన్యాలకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఆలోచనలను వారికి వివరించండి.డ్రగ్స్ కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చేయాలి. ఫాస్ట్రాక్ కోర్టుల ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. ట్రాఫిక్, కాలుష్యం హైదరాబాద్ నగరాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు ట్రాన్స్ జెండర్స్ పై గత ప్రభుత్వాలు మానవీయ కోణంతో వ్యవహరించకపోవడం వల్ల వారు నిరాదరణకు గురయ్యారు.

అందుకే ట్రాఫిక్ నియంత్రణకు వారిని నియమించడం ద్వారా వారికి మంచి భవిష్యత్ ఇస్తున్నాం. ఈ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్ ను ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. ఐపీఎస్ అధికారి తీవ్రవాదుల దాడిలో మరణిస్తే రూ.2కోట్లు అందించాలని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 6 హోంగార్డ్స్ రైజింగ్ డే...ఈ సందర్భంగా వారికి ఒక శుభ వార్త చెబుతున్నాం. హోమ్ గార్డుల దినభత్యాన్ని రూ.921 నుంచి రూ.1000కి పెంచుతున్నాం.హోమ్ గార్డ్స్ weekly parade allowance ను నెలకు రూ.100 నుంచి రూ.200కు పెంచుతున్నాం హోమ్ గార్డ్స్ దురదృష్టవశాత్తు సహజమరణం పొందినా, accidental మరణం చెందినా 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. జనవరి నుంచి వీటన్నింటిని అమలు చేస్తాం.

శాంతిభద్రతలను కాపడటంతో పాటు ప్రభుత్వ ప్రతిష్టను పెంచే బాధ్యత మీ చేతుల్లోనే ఉంది. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లండి. అయినా పరిష్కారం కాకపోతే ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లండి.ఆపై ఇంకేమైనా సమస్యలుంటే నేను మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా.

## దుబాయ్, సింగపూర్ తరహా హైదరాబాద్‌లో షాపింగ్

మొదటి పేజీ తరువాయి..

తమిళనాడు తరహా ఆటోమొబైల్ పరిశ్రమ హైదరాబాద్‌లో అభివృద్ధి అయ్యేలా చూడాలి. టైగర్ రిజర్వు ఫారెస్ట్ ప్రాంతాల్లో పర్యాటకులను పెరిగేలా చూడాలి. టైగర్ రిజర్వు ఫారెస్ట్ లను దేవాలయాలతో కనెక్ట్ చేయాలి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి పులులు తెలంగాణ వైపు వచ్చే వాతావరణాన్ని ఏర్పాట్లు చేయాలి.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల టెంపుల్ టూరిజం పెరిగింది. కాన్సెప్ట్ టూరిజం పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సిటీ లో మెగా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలి. ఎయిర్ ఫోర్ట్ నుంచి 20 నిమిషాల్లో మెగా కన్వెన్షన్ సెంటర్ కు చేరుకునేలా ఉండాలి. డెస్టినేషన్ వెడ్డింగ్ లకు అనువైన ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చేయాలి. పర్యాటక శాఖ స్థలాల లీజు లపైన ఆరా తీసిన ముఖ్య మంత్రి.. టూరిజం స్థలాలు,లీజు లపైన సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశాలు. లీజు ముగిసినా ఖాళీ చేయని వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి.

కోర్టు కేసులను సీరియస్ తీసుకోని స్టేలు ఎత్తివేసే లా చూడాలి. అడ్వకేట్ జనరల్ తో చర్చించి మంచి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోవాలని సూచన. మంచి గుర్తింపు ఉన్న కంపెనీ లకు పర్యటక స్థలాలు లీజ్ కు ఇవ్వాలి. తెలంగాణ లో టూరిజం అభివృద్ధి కి మంచి అవకాశాలు ఉన్నాయి. ఎయిర్ ఫోర్ట్ నుంచి మూడు గంటల్లో తెలంగాణ లో ఎక్కడికైనా చేరుకోవచ్చు.

తెలంగాణలో శాంతిభద్రతలు బాగున్నాయి, గ్రామీణ రోడ్లు బాగున్నాయి.. అన్ని రకాల ఆహారం దొరుకుతుంది. ఉస్మానియా ఆసుపత్రిని ఖాళీ చేయించి మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. చార్మినార్ కు పర్యాటకులు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ లో నూతన టూరిజం పాలసీ ని ప్రవేశ పెట్టి సమగ్రంగా చర్చ జరిగేలా చూద్దాం. ఎ సొంత కాళ్ల పైన నిలబడేలా టూరిజం శాఖ కసరత్తు చేయాలి.

సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి, సీఎంవో ఓస్డీ వేముల శ్రీనివాసులు,సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## టెక్నాలజీ - ఇన్నోవేషన్‌పైనే ఫోకస్



మొదటి పేజీ తరువాయి..

ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి వివరించాను.

అప్పటి వరకు 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలా తీసుకొచ్చానో మీ అందరికీ తెలుసు. ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెక్నాలజీ అనేది ఒక విప్లవం లాంటిది. నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే నన్ను ప్రశ్నించారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థిక వ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు. ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం.రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం.

భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధార్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం. ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారు. మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు.

మారుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్ లో పని చేయవచ్చు. ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలోనే సరైన నిర్ణయాన్నితీసుకోవడానికి ఉపయోగపడుతుంది. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు.

తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుమందులను తక్కువ సమయంలో పిచికారీ చేయడంతో పాటు అనర్థాన్ని తగ్గించవచ్చు. డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు. ప్రస్తుతం మేము స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నాము. అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకొన్నాం. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేసి సాధిస్తాం. గత ఐదేళ్ల అసమర్థ పాలన వల్ల కొన్ని వారసత్వ సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దుతున్నాం.



P4 విధానంతో పేదరికాన్ని రూపుమాపవచ్చు. దేశానికి జనాభానే ఒక ఆస్తి. జనాభా సమతుల్యత గురించి అందరూ ఆలోచన చేయాలి. కొరియా, జపాన్, యూరప్ దేశాల్లో జనాభా లేమి సమస్య తలెత్తింది. యువత లేక పెరుగుతున్న వృద్ధుల సంఖ్యతో ఆ దేశాలు కలవరపడుతున్నాయి. భారతీయ ఐటీ నిపుణుల్లో అత్యధికులు ఏపీ, తెలంగాణకు చెందినవారే ఉన్నారు. రానున్న రోజుల్లోనూ సాంకేతికరంగంలో తెలుగువారిదే పైచేయిగా నిలవాలి. జనాభా, సాంకేతికతను సక్రమంగా నిర్వహించినట్లయితే భారతదేశం ప్రపంచానికే సేవా కేంద్రంగా మారుతుంది.

అధిక సంపద కలిగిన వారు పేదలను దత్తత తీసుకుంటే వారు కూడా ఉన్నత స్థాయిలోకి వస్తారు. తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. దీనికోసం అందరూ చేతులు కలపాలి. పేదరికాన్ని రూపుమాపి అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. డీప్ టెక్‌తో మనం ఉపాధి మార్గాలను సృష్టించగలం. సాంకేతికతను నమ్ముకుంటే ఉపాధికి కొదవ ఉండదు. డీప్ టెక్ ద్వారా సంపదను సృష్టించగలం. దీని కోసం మరిన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ లో ఉపాధిని సృష్టించడానికి కో-వర్కింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తాం.స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ విద్యా సంస్థలను తీసుకురాబోతున్నాం. నాలెడ్జ్ ఎకానమీకి భవిష్యత్ నగరంగా వైజాగ్ సిటీ నిలుస్తుంది.

రాష్ట్రంలో నైపుణ్య గణన చేపట్టి స్కిల్స్ లేని వారికి శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలు చూపిస్తాం. విద్యుత్ రంగంలో 1998లోనే సంస్కరణలు తీసుకొచ్చాను. ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలు తెస్తున్నాము. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చు. గృహ అవసరాలకు పోను మిగిలింది గ్రిడ్ కు విక్రయించవచ్చు.

సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌లో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి NTPC- APGENCO మధ్య ఒప్పందం జరిగింది.ప్రస్తుతం ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

## రొంపిచర్ల, తాళ్లపల్లిలో కేంద్రీయ విద్యాలయాలకు పూర్తి స్థాయి ఆమోదం

- ఇక ప్రారంభానికి లైన్ క్లియర్
- ఫలించిన ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కృషి



అమరావతి, మహానాడు: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ దేశవ్యాప్తంగా 85 కొత్త కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించేందుకు ఆమోదం తెలపగా,, ఇందులో ఆంధ్రప్రదేశ్ లో 8 కేంద్రియ విద్యాలయాలకు ఆమోదం లభించింది. ఇందులో పల్నాటి వాసులు ఎంతగానో ఎదురు చూస్తున్న రొంపిచర్ల, మాచర్ల మండలంలోని తాళ్లపల్లిలో కేంద్రియ విద్యాలయాలకు ఆమోదం లభించి, ప్రారంభానికి లైన్ క్లియర్ అయ్యింది. ఈ రెండు కేంద్రియ విద్యాలయాలు ఎప్పుడో మంజూరయ్యి, ప్రారంభానికి నోచుకోలేదు, నేడు కేంద్ర క్యాబినెట్ ఆమోదంతో ముందడుగులు పడ్డాయి. పల్నాడు లోని బిడ్డలకు ఉత్తమమైన విద్య అందించాలని.. గత ఐదేళ్లుగా శ్రీకృష్ణదేవరాయలు కృషి చేస్తూ ఏడు నియోజకవర్గాల్లో కేంద్రీయ విద్యాలయాలు ఉండాలని అనిర్వచనీయమైన కృషి చేశారు. వీలు కుదిరినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తూ కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుపై అభ్యర్థించగా నేడు మంచి రోజులు వచ్చాయి. రొంపిచర్ల, తాళ్లపల్లిలో అత్యంత త్వరగా తరగతులు ప్రారంబమయ్యేందుకు చొరవ చూపుతామని, అలాగే మిగతా 3 నియోజక వర్గాల్లో కూడా ఈ స్కూల్స్ మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 07, డిసెంబర్ 2024

## ఎన్టీఆర్ సినీ జీవితానికి 75 ఏళ్లు

- 4న విజయవాడలో వజ్రోత్సవాలు
- ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్





**విజయవాడ,మహానాడు:** ఎన్టీఆర్ సినీ జీవితంలోకి వచ్చి 75 ఏళ్లు అయిన సందర్భంగా ఘనంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్ తెలిపారు. ఈనెల 14వ తేదీన విజయవాడలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలు హాజరవుతున్నారని వెల్లడించారు. అక్కినేని కుటుంబం, చిరంజీవి కుటుంబం నుంచి కొంతమంది హాజరవుతారన్నారు. వీరే కాక నిర్మాతలు, సినీ ఇండస్ట్రీ వారు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఎన్టీఆర్తో కలిసి పని చేసిన వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజు అని, అన్ని రాజకీయ పక్షాల వారిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. త్వరలో ఎన్టీఆర్ జీవిత విశేషాలతో కూడిన పుస్తకాలను అన్ని భాషలలో విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ చరిత్ర త్వరలో పాఠ్యపుస్తకాలలో కూడా వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

## సామాన్యులకు
# లోకేష్ అండ!

- నేటితో 50 రోజులు పూర్తిచేసుకున్న ప్రజాదర్బార్
- కష్టం ఏదైనా మంత్రి ఉన్నారనే భరోసా
- ఇప్పటివరకు ప్రజల నుంచి 5,810 విజ్ఞప్తులు స్వీకరణ
- 4,400 సమస్యలకు పరిష్కారం
- ప్రజాదర్బార్ తలుపుతట్టిన వారికి తోడుగా నిలుస్తున్న మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:**

కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ నేటికి 50 రోజులు పూర్తి చేసుకుంది. కష్టం ఏదైనా మీ వెంట నేనున్నానంటూ.. ప్రజాదర్బార్ తలుపు తట్టిన వారికి అండగా నిలుస్తోంది. వైసీపీ పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామంటూ సామాన్యులు ప్రజాదర్బార్ ను ఆశ్రయిస్తున్నారు. భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. వారి కష్టాలను విని పరిష్కరించేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. పదవీ బాధ్యతలు చేపట్టిన మూడో రోజు నుంచే ఉండవల్లిలోని తన నివాసంలో ప్రజాదర్బార్ చేపట్టి భరోసా ఇస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ తొలి అడుగులోనే సంచలనం సృష్టించారు. ఇప్పటివరకు 50 ప్రజాదర్బార్లు నిర్వహించి బాధితుల కన్నీరు తుడిచారు.

### విజ్ఞప్తుల్లో 75శాతం పరిష్కారం

గతంలో పలువురు ప్రజాప్రతినిధులు నిర్వహించిన ప్రజాదర్బార్ లకు విభిన్నంగా మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కొనసాగుతోంది. విజ్ఞప్తుల్లో ఇప్పటివరకు 75 శాతం సమస్యలకు పరిష్కారం చూపారు. ప్రజల నుంచి మొత్తం 5,810 విజ్ఞప్తులు అందగా.. 4,400 అర్జీ లను పరిష్కరించారు. 1,410 విజ్ఞప్తులు పెండింగ్లో ఉన్నాయి. సమస్యల్లో దాదాపు 50 శాతం వరకు రెవెన్యూ, హెూంశాఖకు సంబంధించినవి. ఆ తర్వాత స్థానాల్లో మానవ వనరులు, ఆరోగ్యం, పంచాయతీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలకు సంబంధించిన విజ్ఞప్తులు అందాయి. భూమి వివాదాలకు సంబంధించి 1,585 విజ్ఞప్తులు అందగా.. 1,170 సమస్యలను పరిష్క రించారు. 415 అర్జీలు పెండింగ్లో ఉన్నాయి. హెూం శాఖకు సంబంధించి 1,276 విజ్ఞప్తులు రాగా.. 1,158 విజ్ఞప్తులను పరిష్కరించారు. 118 విజ్ఞప్తులు పెండింగ్ లో ఉన్నాయి. వీటితో పాటు ఉద్యోగాల కోసం 800 వరకు దరఖాస్తులు అందగా.. అర్హతలను బట్టి 347 మందికి త్వరలోనే వీరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. పెన్షన్ కోసం 350 దరఖాస్తులు అందాయి. ఆయా సమస్యలకు కూడా త్వరలోనే పరిష్కారం చూపనున్నారు.



### ప్రజాదర్బార్ ద్వారా పరిష్కరించిన సమస్యలు

రాష్ట్ర ప్రభుత్వం 36 ఏళ్ల క్రితం తనకు అసైన్డ్ చేసిన 1.04 ఎకరాల భూమిని గంగవరం గ్రామానికి చెందిన జాలాది చంద్రరావు కుటుంబం ఆక్రమించిందని, విచారించి కబ్జాదారుల నుంచి తన భూమిని కాపాడాలంటూ ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం రాజవరానికి చెందిన మురుదుడ్ల రాజు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు సదరు భూమివద్దకు వెళ్లి ఆక్రమణలు తొలగించారు. రాజుతో పాటు కుటుంబ సభ్యులు, చుట్టపక్కల రైతులు, గ్రామ పెద్దల సమక్షంలో సదరు భూమిని కొలిచి, సర్వే చేసి సరిహద్దులు చూపించడంతో సమస్య పరిష్కారమైంది.

- తన కుమార్తె జనన ధ్రువీకరణ పత్రంలో ఊరిపేరు తప్పుగా నమోదైందని, సరిదిద్దేందుకు నాలుగు నెలలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం పొదిలివారిపాలెంకు చెందిన గాదె శివ సత్యనారాయణ మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సదరు విజ్ఞప్తిని పరిశీలించిన అధికారులు తప్పును సరిదిద్ది శివసత్యనారాయణ కుమార్తెకు జనన ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు.
- అత్యవసర వైద్య సాయం అవసరమైన వారికి అండగా నిలిచి మంత్రి నారా లోకేష్ పలువురి ప్రాణాలను కాపాడారు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన సింగపోగు సుశాంతి ఓ ప్రైవేటు ఫార్మసీ కళాశాలలో లెక్చరర్గా పనిచేస్తున్నారు. కళాశాల పని నిమిత్తం ఒంగోలు బస్టాండ్ నుంచి ద్విచక్ర వాహనంపై క్విస్ ఫార్మసీ కళాశాలకు వెళ్తుండగా జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయమై కోమాలోకి వెళ్లారు. అప్పటికి ఆమె ఆరు నెలల గర్భవతి. వైద్యసాయం కోసం ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ను సంప్రదించారు. దీంతో తక్షణమే స్పందించి.. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5 లక్షల సాయం అందించి మహిళ ప్రాణాలు నిలిపారు.

### ప్రజాదర్బార్కు విశేష స్పందన

ఇప్పుడు కష్టాల్లో ఉన్న వారికి మొదట గుర్తొచ్చేది మంత్రి నారా నారా లోకేష్ ప్రజాదర్బార్. ఇక్కడకు వస్తే చాలు.. తమ సమస్యలకు పరిష్కారం లభించినట్లేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. దీంతో ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నా సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట మంగళగిరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ఏర్పాటుచేయగా.. క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా బాధితులు తరలివచ్చి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. గత పాలకుల మాదిరిగా ఇక్కడ ఎలాంటి బారికేడ్లు, పరదాలు లేవు. ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయనే హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. ఉండవల్లి నివాసానికి చేరుకుంటున్న ప్రజలను ఉదయం 8 గంటలకు స్వయంగా కలుసు కుని.. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వినతులు స్వీకరి స్తున్నారు. జిల్లాల పర్యటనలోనూ ప్రజాదర్బార్ నిర్వ హించి ప్రజలకు భరోసా ఇస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే విజ్ఞప్తులనూ స్వీకరించి పరిష్కరిస్తున్నారు.

### గల్ఫ్ బాధితుల జీవితాల్లో వెలుగులు నింపిన మంత్రి నారా లోకేష్

బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారికి నేనున్నానంటూ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. చాలీచాలని జీతాలతో, అక్రమ నిర్బంధాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమను రక్షించి స్వస్థలాలకు చేర్చాలని సోషల్ మీడియా వేదికల ద్వారా బాధితులు చేసిన విజ్ఞప్తులకు మానవత్వంతో స్పందించారు. గల్ఫ్లో చిక్కుకున్న దాదాపు 21 మందిని రాష్ట్రానికి రప్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ముగిసిపోయిందనుకున్న తమ జీవితాలకు మంత్రి లోకేష్ ప్రాణం పోశారంటూ వారంతా కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు.

### సత్వర పరిష్కారానికి కృషి

సోషల్ మీడియా, ప్రజాదర్బార్లో వచ్చే సమస్యల సత్వర పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. తానే స్వయంగా మంత్రులతో మాట్లాడి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతి కేబినెట్ సమావేశంలో అప్పటివరకు తాను స్వీకరించిన విజ్ఞప్తులను మంత్రులకు అందజేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ కష్టాలకు, సమస్యలకు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ ద్వారా పరిష్కారం లభిస్తుండటంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతిష్టాత్మక "ఎల్డీసీ ఎక్సలెన్స్ అవార్డు"
# గెలుచుకున్న తెలంగాణ ట్రాన్స్ కో

- అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (టిజీట్రాన్స్కో) జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు "ఎల్డీసీ ఎక్సలెన్స్ అవార్డు-2024" గెలుచుకుంది. ఈ అవార్డును నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (గ్రిడ్ ఇండియా) మరియు ఫోరమ్ ఆఫ్ లోడ్ డిస్పాచర్స్ (%ఖీూాణ%) అందజేసింది.

డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ వివరాలను వెల్లడించడంతో పాటు ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు సాధించినందుకు తెలంగాణ విద్యుత్ సంస్థల అధికారులను శుక్రవారం సాయంత్రం ప్రజభవన్ లో ఆయన అభినందించారు. ప్రపంచ స్థాయి ఉత్తమ పద్ధతులు అమలు చేయడం, ఆధునిక సాంకేతికతను అనుసరించడం వల్ల ఈ అవార్డు సాధ్యమైందని అన్నారు. గత సంవత్సరం విద్యుత్ రంగంలో సాధించిన విజయాలకు ఇది మరో సమున్నత గౌరవమని పేర్కొన్నారు.

అలాగే, ఆర్థిక మరియు ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్ గారు, విద్యుత్ సంస్థల టీం ను అభినందించారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన ప్రముఖ జ్యూరీ సభ్యులు స్వర్గీయ దినేష్ చంద్ర (మాజీ చైర్పర్సన్, సీఈఏ), ప్రముఖ విద్యుత్ నిపుణులు, ప్రీమియర్ విద్యాసంస్థలు, వరల్డ్ బ్యాంక్, ఎన్ఎల్డీసీ నుండి ఉన్నారు. ఫోరమ్ ఆఫ్ లోడ్ డిస్పాచర్స్ (FOLD) తెలంగాణ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్, టిజీట్రాన్స్కోను 2024లో బెస్ట్ ఎస్ఎల్డీసీ అవార్డు విజేతగా (లార్జ్ ఎస్ఎల్డీసీ కేటగిరీ) ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును డిసెంబర్ 14, 2024న మధ్యప్రదేశ్లోని ఇండోర్లో జాతీయ విద్యుత్ వ్యవస్థ సదస్సు సందర్భంగా తెలంగాణ విద్యుత్ విభాగానికి అందజేస్తారు.

# రిలీజ్ ద కంటైనర్!

- ఆ కంటైనర్ లో ఉన్నది డ్రగ్స్ కాదు.. డ్రై ఈస్ట్ మాత్రమే
- సీబీఐ క్లీన్ చిట్
- కంటైనర్ను రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- ఎన్నికల ముందు అది డ్రగ్స్ కంటైనరేనని వైసీపీ-కూటమి ఆరోపణల వర్షం



**విశాఖ,మహానాడు:** పోర్ట్కు వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా డ్రగ్స్ దిగుమతి అయ్యాయనే ఆరోపణల నేపథ్యంలో.. కస్టమ్స్ ఆ కంటైనర్ ను సీజ్ వేయడం, సీబీఐకేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే... ఆ కంటైనర్లో ఉన్నది డ్రగ్స్ కాదని, డ్రై ఈస్ట్ మాత్రమేనని సీబీఐ క్లీన్ చిట్ ఇస్తూ... గత జూలై లోనే కోర్టులో క్లోజర్ రిపోర్ట్ ను సమర్పించేసిందట. సీబీఐ క్లోజర్ రిపోర్ట్ను పరిగణలోకి తీసుకొన్న కోర్ట్ కేసును మూసివేసింది. ఈ నేపథ్యంలో... గతంలో సీజ్ చేసిన కంటైనర్ను రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఎన్నికల ముందు ఈ కంటైనర్ కలకలం రేపిన విషయం తెలిసిందే. అది వైసీపీ నాయకులదేనని కూటమి నేతలు ఆరోపించగా, బీజేపీ అధ్యక్షురాలు



పురందేశ్వరి సమీప బంధువుదేనని వైసీపీ ప్రత్యారోపణ చేసింది. వేల కోట్ల రూపాయల డ్రగ్స్ను ఏపీకి తరలించి, అక్కడి నుంచి దేశం మొత్తానికి రవాణా చేయాలన్న కుట్రతోనే, ఆ కంటైనర్ తెప్పించారని పరస్పరం ఆరోపించుకున్నాయి. ఆ తర్వాత మళ్లీ ఆ కంటైనర్ ముచ్చటే వినిపించలేదు.

## డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన సియం ముఖ్య కార్యదర్శి రవిచంద్ర

**అమరావతి,6 డిశంబరు:** భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సియం ముఖ్య కార్యదర్శి యం.రవిచంద్ర అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సియం కార్యదర్శి ఎవి.రాజమౌళి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.



# 'రేషన్' సిట్లో వైసీపీ భక్త డీఎస్పీ

- టీడీపీ సోషల్మీడియాలో వెల్లువెత్తిన ఆగ్రహం
- వైవి సుబ్బారెడ్డి సిఫార్సుతో ఒంగోలులో డీఎస్పీ పోస్టింగ్
- బాలినేని అడ్డుకున్నా ఆయనకే పోస్టింగ్
- తర్వాత దర్శికి బదిలీ.. అక్కడా ఆగని అరాచకాలు
- ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కోసం శ్రమదానం ఆరోపణలు
- 'మంచి ప్రభుత్వం' పోస్టింగులపై సోషల్ మీడియా తమ్ముళ్ల వ్యంగ్యాస్త్రాలు

**( మార్తి సుబ్రహ్మణ్యం)**

కూటమి సర్కారు అవతరించి ఆరునెలలయిపోయింది. అయినా ఇంకా పాలనలో పైనుంచి కిందవరకూ, జగనన్న పాలన రంగు-రుచి-వాసనలే. జగన్ జమానాలో విద్యుత్, దేవాదయ శాఖలను వెలిగించిన అధికారులకే ఇంకా అందలం. ఇప్పుడు తాజాగా కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం కుంభకోణంపై వేసిన సిట్లో కూడా, జగన్ పాలన వాసనే కనిపించడంతో తెలుగుతమ్ముళ్లు సోషల్మీడియాలో అసంతృప్తితో చెలరేగిపోతున్నారు.

జగన్ జమానాలో కానిస్టేబుల్ నుంచి ఎస్పీల వరకూ విధేయతతో పనిచేసి, వైసీపీ కార్యకర్తలకు సైతం ఈర్ష్య కలిగించిన అధికారులు ఇంకా కీలకస్థానాల్లో కొనసాగుతున్నారు. అదానీతో ఒప్పందాలు, పీపీఏలో కీలకపాత్ర పోషించి వారికి వడ్డీలు కూడా చెల్లించి, అందులో కొంత నాటి పాలకులకు, మరికొంత తాము స్వాహా చేసిన నాటి విద్యుత్ శాఖ బాసులు.. ట్రాన్సుకోలో జగనన్నకు మేళ్లు చేకూర్చిన ఇంకొందరు బాసులు, ఇప్పటికీ అదే స్థానాల్లో కొనసాగడానికి తెరవెనుక సూత్రధారులెవరన్న చర్చ ఇంకా జరుగుతోంది. దేవాదయ ధర్మాదయ శాఖలో పనిచేసిన బాసు ఇప్పుడు రెండు పదవుల్లో దర్జాగా వెలిగిపోతున్నారు.

జగన్ జమానాలో వేల కోట్లకు పడగలెత్తిన జగన్ బినామీ కంపెనీగా ముద్రపడ్డ షిర్డిసాయి ఎలక్ట్రికల్స్పై.. ఉక్కుపాదం మోపాల్సిన పాదాలు, ఇంకా మోహమాటంతో తడబడుతున్న వైనం తమ్ముళ్లకు రుచించటం లేదు. సరే ఇక 'మేఘా' వెలుగుల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఏ పాలకులు ఉన్నా తొలి ముద్ద వారికే. ఆ 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ముందు, రవిశంకర్ కూడా దిగదుడుపే. ఈ అసంతృప్తి పరంపరంలో తాజాగా మరో



వైసీపీ నియామకం చేరింది. జగన్ హయాంలో నాటి టీటీడీ చైర్మన్, ఇప్పటి ఎంపి వైవి సుబ్బారెడ్డి సిఫార్సుతో డీఎస్పీ, అప్పటి భూముల కుంభకోణంపై వేసిన సిట్లో పనిచేసిన అశోక్వర్ధన్రెడ్డికి.. రేషన్బియ్యం అక్రమ రవాణపై వేసిన సిట్లో స్థానం దక్కింది. వినీత్ బ్రిజ్లాల్ చైర్మన్గా వేసిన సిట్లో రెడ్డిగారిని నియమించడంతో, టీడీపీ సోషల్మీడియా గగ్గోలు పెడుతోంది.

రెడ్డిగారు ఒంగోలు, దర్శి డీఎస్పీగా పనిచేసిన రోజుల్లో టీడీపీ కార్యకర్తలను చావచితక్కొట్టి కేసులు బనాయించిన శుభదినాలను తమ్ముళ్లు సోషల్ మీడియాలో గుర్తుచేసుకుని బావురుమంటున్నారు.

వైవి సుబ్బారెడ్డి సిఫార్సుతో వచ్చిన డీఎస్పీ రెడ్డిగారు, అప్పటి ఒంగోలు వైసీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వర్గీయులపై, భూముల కుంభకోణంలో కేసుల్లో ఇరికించారట. మరి అదే కుంభకోణంలో ఉన్న వైవి సుబ్బారెడ్డి మనుషులను మాత్రం, వదిలేశారన్నది నాడు బాలినేని చేసిన ఆరోపణ. దానిపై అగ్గిరాముడైన బాలినేని, ఆ వ్యవహారంపై నాటి ఒంగోలు ఎస్పీతో ఘర్షణకు దిగిన వైనాన్ని గుర్తు చేస్తున్నారు.

అశోక్వర్ధన్రెడ్డి నియామకాన్ని సవాలుగా తీసుకున్న బాలినేని.. తాడేపల్లి వెళ్లి పంచాయతీ పెట్టడంతో, చివరాఖరకు రెడ్డిగారిని దర్శికి బదిలీ చేశారు. ఎన్నికల ముందు అక్కడ వైసీపీకి విశేష -విశిష్ట సేవలందించి, అక్కడి వైసీపీ రెడ్డిగారి కళ్లలో మెరుపులు చూశారన్నది తమ్ముళ్ల ఆరోపణ. అక్కడి వైసీపీ అభ్యర్థిని గెలిపించేందుకు డీఎస్పీ రెడ్డిగారి శ్రమదానం ఫలించి, టీడీపీ మహిళా అభ్యర్థి ఓడిపోయిందన్నది తమ్ముళ్ల గుస్సా.

అలాంటి అధికారిని కీలకమైన రేషన్బియ్యం అక్రమ రవాణాపై వేసిన సిట్లో నియమించడంపై, తమ్ముళ్లు సోషల్మీడియాలో యమా సైటర్లు వేస్తున్నారు. "మంచి ప్రభుత్వం.. మంచి పోస్టింగులు.. ఇక ఐపిఎస్లను మాత్రం రిజర్వులో పెట్టడం ఎందుకు? వారికీ ఏమైనా మంచి పోస్టింగులిచ్చి పుణ్యం కట్టుకోండి. వీళ్లు చేసిన పుణ్యం ఏమిటి? వాళ్లు చేసిన పాపమేమిటిః? అంతా ఆ తాను ముక్కలే కదా?.. కాలు మాత్రమే మనది చెప్పు మాత్రం జగన్ది..ద మంచిప్రభుత్వంలో ప్రతీకారాల గురించి మాట్లాడటం నేర మే కాదు. నిషిద్ధం కూడా".. అంటూ వ్యంగాస్త్రాలు సంధిస్తున్నారు.

వైసీపీకి విశిష్ట సేవలందించిన అధికారిని.. కీలకమైన రేషన్బియ్యం విచారణ బృందంలో చేరిస్తే, ఆ వివరాలు వైసీపీకి లీకవుతాయన్న కనీస స్పృహ కూడా లేకుండా, రెడ్డిగారిని నియమించిన ఆ మహానుభావుడెవరన్నది, సోషల్మీడియా సైనికుల ప్రశ్న. తమ్ముళ్ల రోదన బాగానే ఉంది. మరి వాటికి జవాబిచ్చేదెవరు?

# యనమల అంత ఎలా సంపాదించారు?

- ఈ 10 రోజుల్లోనే యనమల రామకృష్ణుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రెండు ఆస్తులు ఏ పేదల దగ్గర దోచుకున్నవో చెప్పాలి
- మార్కెట్ రేటు కంటే ఎక్కువకే సెజ్లో భూములు కొన్నా
- ఏ ఒక్క రైతు నుంచీ నేను భూమి లాక్కోలేదు
- మాజీ మంత్రి దాడిశెట్టి రాజా

**తుని,మహానాడు:** కాకినాడ సెజ్లో తాను మార్కెట్ రేటు కంటే ఎక్కువ ధరకే భూములు కొనుక్కున్నాను తప్పు.. ఏ రైతు నుంచీ లాక్కోలేదని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా వెల్లడించారు. వైయస్సార్సీపీలో ఉంటే భూములు కొనకూడదా? అని ప్రశ్నించిన ఆయన, దీనిపై బురద చల్లడం కోసమే ఎల్లో మీడియా కథనాలు రాస్తోందని ఆక్షేపించారు. సీఎం చంద్రబాబు అమరావతిలో, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ పిఠాపురంలో భూములు కొన్నారని గుర్తు చేసిన ఆయన, మరి వారు ఏ రైతుల నుంచి ఆ భూములు లాక్కున్నారని నిలదీశారు.



యనమల అంత ఎలా సంపాదించారు?

ఇంకా ఈ 10 రోజుల్లోనే యనమల రామకృష్ణుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రెండు ఆస్తులు ఏ పేదల దగ్గర దోచుకున్నవో చెప్పాలని మాజీ మంత్రి కోరారు. ఆయన తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు, కనీసం రూ.2 లక్షలు కూడా లేకపోతే, తుని నియోజకవర్గంలో ప్రముఖులు చందాలు వసూలు చేసి గెలిపించారని తెలిపారు. మరి అదే యనమల ఇప్పుడు డిస్టిలరీలు ఎలా ఏర్పాటు చేశారని, భూములు ఎలా కొన్నారని, అంత ఆస్తి ఎలా సంపాదించారని నిలదీశారు. అక్రమ ఆస్తులు కూడబెట్టిన యనమల, వాటిని ప్రజలకు పంచి పెట్టి, అప్పుడు నీతులు చెబితే బాగుంటుందని సూచించారు. తునిలో తమది మొదటి నుంచి వ్యాపార కుటుంబం అన్న దాడిశెట్టి రాజా, తాము అందరి లాగానే చట్టబద్ధంగా భూములు కొంటే తప్పేమిటని ప్రశ్నించారు.

ధాన్యం సేకరణలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం.. రైతులను దోచుకు తింటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు పంటలకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని ఆయన వెల్లడించారు. అందుకే రైతులకు మద్దతుగా వైయస్సార్సీపీ ఆందోళన చేపడుతోందని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో బస్తా ధాన్యం రూ.2200 నుంచి రూ.2400 ఉంటే, ఈరోజు అది రూ.1400కు పడిపోయిందని ఆక్షేపించారు.

ధాన్యం సేకరణ తమకు చేతకావడం లేదని సాక్షాత్తూ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అంగీకరిస్తున్నారని మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి దమ్ముంటే జగన్ ప్రకటించిన మద్దతు ధరతో పాటు రూ.2200 వరకు చెల్లించాలని సవాల్ చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, డిసెంబర్ 2024 ||

రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు, బి, ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిన మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్, బి, ఆర్, అంబేద్కర్.. అణగారిన బలహీన వర్గాలకు వెలుగునిచ్చిన డాక్టర్, బి, ఆర్, అంబేద్కర్ అంటరాని తనాన్ని నిర్మూలించిన డాక్టర్, బి, ఆర్, అంబేద్కర్.వెనుక బడిన వర్గాలకు రిజర్వేషన్ ద్వారా జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టరు, బి, ఆర్, అంబేద్కర్.



## అంబేద్కర్ వర్ధంతి నాడు ఆంక్షలా ?

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:



రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించడానికి నిర్బంధమా ? ఇది ప్రజా ప్రభుత్వమా ? ప్రజలను హింసించే ప్రభుత్వమా ? రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకుని దేశమంతా తిరుగుతాడు. కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాయడం కానరావడం లేదా ? దేశంలోనే 125 అడుగుల అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడానికి అవకాశం ఇవ్వరా ?




జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రయాగరాజ్ కుంభమేళా ఆహ్వానాన్ని అందించిన ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య.



భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి.



నందివాడ మండలం పెదలింగాల గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే రాము



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అయిన పర్యాటక శాఖ అధికారులు. తెలంగాణ టూరిజం పాలసీ పైన చర్చ.హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎంవో ఓఎస్డీ వేముల శ్రీనివాసులు,సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి.



తాండూరు మున్సిపాలిటీ ఆద్వర్యంలో SVR ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ హక్కుకు భరోసా

- ప్రభుత్వమే ప్రజలవద్దకెళ్లి సమస్యలకు సత్వర పరిష్కారం
- తక్షణమే పరిష్కారం కాని సమస్యలనూ ప్రత్యేక ప్రణాళిక
- నిబద్ధతతో సేవలందిస్తేనే ప్రజలకు అధికారులపై గౌరవం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా

జగ్గయ్యపేట,మహానాడు:

ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని, రెవెన్యూ సదస్సుల ద్వారా భూ హక్కుకు భరోసా కల్పిస్తూ భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా అన్నారు.

జగ్గయ్యపేట మండలం, తక్కెళ్లపాడు గ్రామ సచివాలయం వద్ద స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ఆర్‌పీ సిసోడియా రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. సదస్సులో తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. మీ భూమి-మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొబిహిషన్) చట్టం-2024ను ప్రవేశపెట్టాం.. దీనికి కొనసాగింపుగా జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం.

ప్రతి కుటుంబానికీ భూమి అనేది ఒక భరోసా.. అయితే గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో భూకబ్జాలు, రికార్డుల మార్పు, రీసర్వే అంటూ కష్టాలు తెచ్చిపెట్టింది.. ఈ నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ తలపెట్టాం.. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు.

ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలనేది మా ఉద్దేశం అంటూ ముఖ్యమంత్రివర్యుల సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం సదస్సు వద్ద ఏర్పాటుచేసిన ధ్రువీకరణ పత్రాల మంజూరు, గ్రామ రికార్డుల ప్రత్యేక కౌంటర్లను సిసోడియా



పరిశీలించారు.

ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ గతంలో ఏటా రెవెన్యూ సదస్సులు జరిగేవని.. గుర్తున్నంతవరకు 2017లో చివరిసారిగా సదస్సు జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఎప్పటినుంచో ఈ సదస్సులు నిర్వహించాలని ప్రయత్నిస్తున్నా విజయవాడ వరదలు వంటి కారణాల వల్ల కొంత జాప్యం జరిగిందని.. ఇప్పుడు ఆయన ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి అనేది ముఖ్యమైన వనరు.. దాదాపు 60 శాతం మంది భూ సాగు ఆధారంగా జీవిస్తున్నారు.

రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన పిటిషన్‌పై అధికారులు ఏరోజు క్షేత్రస్థాయిలో సందర్శిస్తారనే విషయాన్ని కూడా వెంటనే తెలియజేయడం జరుగుతుందని వివరించారు. అధికారులు, సిబ్బందిపై గౌరవం పెరిగేలా ప్రజలకు సేవలందించాలని సిసోడియా సూచించారు.

భూ సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టడం ద్వారా గ్రామం బాగుపడుతుంది.. సమాజం బాగుపడుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. చిన్న సమస్య అయినా పరిష్కరించకుండా వదిలేస్తే అది పెద్దగా మారి... సామాజిక సమస్యగా తరతరాలను వెంటాడుతుందని పేర్కొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి మంచి వేదిక: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు అనేవి గొప్ప వేదిక అని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగిందని, అదేవిధంగా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్-2024ను ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఒక సర్వే నంబరులోని పదెకరాల్లో ఎకరం భూమి ఎండోమెంట్ ల్యాండ్ అయితే మొత్తం పదెకరాలను 22ఏలో పెట్టడం వంటి సమస్యలు దృష్టికి వచ్చాయని ఇలాంటి సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం లభించనుందని తెలిపారు.

కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి జి.ఉమామహేశ్వరరావు, సర్పంచ్ కె.శ్రీనివాసరావు, తహసీల్దార్ పి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన మంత్రి

సోమేందపల్లి,మహానాడు:

రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, మరియు హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ శాఖా మంత్రిసవిత పేర్కొన్నారు.

శుక్రవారం పెనుగొండ నియోజకవర్గంలోని సోమేందపల్లి మండలంలోని నాగి నాయిని చెరువు గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల భవనం ఆవరణలో గ్రామంలో రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను అంతకుముందు పరిశీలించారు. సదస్సులో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తాసిల్దార్ చదివి వినిపించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇది మంచి ప్రభుత్వము నేటి నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా, రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. నేటి నుంచి వచ్చేనెల 8వరకూ 33 రోజులపాటు, సుమారు 17 వేల 564 గ్రామాల్లో సదస్సులు జరగనున్నాయి. 2019కి ముందు భూముల రికార్డులు ఎలా ఉన్నాయి? ప్రస్తుతం ఎలా ఉన్నాయో పరిశీలిస్తారు.

సదస్సుల్లో వచ్చే విజ్ఞాపనల్ని 45 రోజుల్లో పరిష్కరించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వే ప్రక్రియలో పలు




లోపాలు చోటుచేసుకున్నాయని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

సరైన విధానం, మార్గదర్శకాలు లేకుండా, తగిన సమయం ఇవ్వకుండా హడావిడిగా సర్వే చేయించారని అన్నారు. రీసర్వేలో జరగిన లోపాలపై సుమారు కొన్ని వేలకు పైగా దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ6 సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇది గొప్ప సదవకాశామని, దీనిని వినియోగించుకోవాలని కోరారు.

మన రాష్ట్రంలో ఒకటో తేదీని ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయుచున్నామని, ఏ రాష్ట్రంలో కూడా ఇది సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు, దీపం 2 పథకం కింద మహిళలకు సిలిండర్లు పంపిణీ చేయుచున్నామని, పార్టీలు అతీతంగా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని తెలిపారు.

# యువతను మోసం చేసిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి

- హామీల అమలుపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు
- ప్రభుత్వ పాఠశాలలో విషాహారం తిని మరణించిన శైలజ కుటుంబానికి 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మహానాడు:

బూటకపు హామీలతో తెలంగాణ యువతను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. యువకులకు ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని ప్రశ్నించారు. హామీలు ఏమైయ్యాయని కాంగ్రెస్ పార్టీ నాయకులను గట్టిగా ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన తెలంగాణ జాగృతి నాయకులతో శుక్రవారం నాడు తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని, విద్య జ్యోతుల పథకం కింద ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు రూ 5 లక్షలు ఇస్తామని చెప్పి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వాటి ప్రస్తావనే చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. అలాగే, రూ 3



లక్షల లోపు ఆదాయం ఉన్న బీసీలకు 100 శాతం ఫీజు రియింబర్స్ మెంట్ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ... కనీసం అసలు రియింబర్స్ మెంట్ మొత్తాన్నే ఇవ్వడం లేదని ఎండగట్టారు. ఫీజు రియింబర్స్ రాక అనేక మంది ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న నియామక లెక్కల్లో అనేక వాటికి బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే పరీక్షలు జరిగాయని గుర్తు చేశారు.

మహిళలకు నెలకు రూ. 2500 ఎప్పటి నుంచి చెల్లిస్తారో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లీటర్ పెట్రోలు రూ. 40 కే ఇస్తామన్న హామీ ఎప్పుడు అమలు చేస్తారని అడిగారు. విద్యార్థినులకు స్కూటి ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీయాలని సూచించారు.



## హైదరాబాద్‌పై కుట్రలు సాగనివ్వం

- ఫ్రెండ్లీ పోలీస్ కార్యాచరణ ప్రణాళిక
- తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీగా మార్చాల
- ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల లో భాగంగా హైదరాబాద్ నక్లెస్ రోడ్ హెచ్‌ఎండీఏ ప్రాంగణంలో హోంశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకల్లో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలో ఎలాంటి విపత్తు వచ్చిన ఎదుర్కోవడానికి నిష్ణాతులైన పోలీసులతో ప్రత్యేక వింగ్ ని ఏర్పాటు చేసి, వారికి సకల వసతులు, సౌకర్యాలు కల్పించి ప్రజా ప్రభుత్వం SDRF వ్యవస్థను బలోపేతం చేసింది. విపత్తుల వస్తే కేంద్ర బలగాలపై ఆధార పడాల్సిన పరిస్థితిని అధిగమించడానికి ఖమ్మంలో పోటెత్తిన వరదలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి state disaster response force వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించారు.

హైదరాబాద్ నగరం తో పాటు రాష్ట్రాన్ని సురక్షితంగా తీర్చిదిద్దడం కోసం ఫ్రెండ్లీ పోలీస్ కార్యాచరణ ప్రణాళిక తీసుకొని ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతున్నది

హైదరాబాద్ నగరం తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీగా మార్చాలని ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నది. రాష్ట్ర ప్రజలకు రక్షణ, ధైర్యం, నమ్మకం కల్పిస్తున్న పోలీసు వ్యవస్థకు ఎటువంటి అవసరాలు వచ్చిన తీర్చడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది ప్రజలను కంటికి రెప్పల కాపాడే పోలీస్ శాఖ కు కావలసిన బడ్జెట్, రాష్ట్రంలో పోలీసులు స్వేచ్ఛగా, స్వతంత్రంగా పనిచేయడానికి కావలసిన వాతావరణాన్ని ప్రజా ప్రభుత్వం కల్పిస్తున్నది. కొంత మంది అవసరాల కోసం కాకుండా, సమాజ అవసరాల కోసం మాత్రమే పోలీస్ వ్యవస్థ ప్రజా ప్రభుత్వంలో పనిచేస్తున్నది

హైదరాబాద్ మహానగరంలో గందరగోళ పరిస్థితులు సృష్టించి లా అండ్ ఆర్డర్ సమస్యలు తీసుకురావడానికి కొంతమంది చేస్తున్న కుట్రలను సాగనివ్వం. ప్రజా సంక్షేమం కోసం అందరం కలిసి పని చేద్దాం. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చడానికి, రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేద్దాం. పోలీస్ సిగ్నల్స్ వద్ద యాచక వృత్తి చేస్తున్న ట్రాన్స్ జెండర్స్ కు శిక్షణ ఇచ్చి పోలీస్ శాఖలో భాగస్వామ్యం చేసిన మానవత్వం కలిగిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఈ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.

# గోశాలపై కిరాయి గుండాల దాడి

- గోశాల నేలమట్ట చేసిన గుండాలు
- కోర్టు ఉత్తర్వులు బేఖాతర్
- ఆశ్రయం కోల్పోయిన గోవులు

ఆలేరు,మహానాడు:

బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి రోజున గోశాల పై కిరాయి గుండాలు జేసీబీ లతో దాడులు చేసి విధ్వంసం చేసి గోశాలను పూర్తిగా నేలమట్టం చేసి, గోవులకు నిలువ నీడ లేకుండా చేసిన సంఘటన శుక్రవారం ఆలేరు మండలం బహదూర్ పెట్ట గ్రామంలో చోటుచేసుకుంది.

ఆలేరు మండలం బహద్దుర్ పేట గ్రామంలోని సర్వే నెంబర్ 88లో అదే గ్రామానికి చెందిన గోవిందు రాజుల మాధవి గత మూడు సంవత్సరాల క్రితం తన సొంతానికి కు చెందిన వ్యవసాయ భూమిలో, వాళ్ళ తాత అమ్మమ్మ జ్ఞాప కార్థం సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాల రిజిస్ట్రేషన్ నెంబర్ 592/22 నమోదు గోశాలను ప్రారంభించారు.

ఈ యొక్క భూమిలో గోవులకు పెద్ద రేకుల షెడ్డు వేసి, గోవులకు వినియోగించే దాణ కోసం ఒక పెద్ద కంటైనర్ ను ఏర్పాటు చేసి, గో ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ గోశాలలో ఆరు ఆవులను పోషిస్తున్నారు. మిగతా భూముల్లో గోవులకు పశుగ్రాసం ఏర్పాటుచేసి గోశాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ గోశాలలో ప్రతిరోజు గోవులకు క్రమం తప్పకుండా వేద పండితులతో పూజలు నిర్వహిస్తు బహదూర్ పేట గ్రామంలో ప్రజలకు ఆధ్యాత్మికత అవశ్యత.హిందూ, సనాతన ధర్మంపై పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు.

### గోశాలపై కిరాయి గుండాల దాడి

గ్రామంలో నిర్విరామంగా నిర్వహిస్తున్న సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై బహదూర్ పేట గ్రామానికి చెందిన కుళ్ళ నర్సింహులు అనే వ్యక్తి వందమంది కిరాయి గుండాలను జెసిబిలతో గోశాలపై దాడికి ఉసిగొలి పాడు. దీంతో వంద మంది కిరాయి దుండగులు జెసిబిలతో గోశాల మీదపడి దాడి చేసి గోవులను చెల్లాచెదను చేసి గోశాలను, పశు గ్రాశాన్ని పూర్తిగా నేలమట్టం చేశారు.

### కోర్టు ఉత్తర్వులు అతిక్రమించి..

గోశాలకు సంబంధించిన భూమి విషయమై ఆలేరు సివిల్ కోర్టు యందు గోశాల నిర్వాహకురాలు గోవిందరాజుల మాధవి ఓ ఎస్ నెంబర్ 67/2022 ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ పొంది ఉన్నారు.

కోర్ట్ మంజూరు చేసిన ఇంజక్షన్ ఆర్డర్‌ను సైతం అతిక్రమించి దుండగులు గోశాలపై దాడి చేసి ధ్వంసం చేశారు. వీరికి స్థానిక కాంగ్రెస్ నేతల అండదండలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. భూమిని కాజేయాలనే ఉద్ధేశ్యంతో గోవులకు నిలువ నీడలేకుండా చేశారని తెలుస్తోంది.

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

గోశాలపై దాడి చేసి గోశాలను పూర్తిగా మట్టం చేసిన దుండగులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వివిధ పార్టీల చెందిన నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 07, డిసెంబర్ 2024

## ఎర్రచందనం స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు!

● ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి



గుంటూరు, మహానాడు: ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ ఎస్సై వెంకట్, సిబ్బంది కాజా టోల్ గేట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అనుమానా స్పదంగా ఉన్న లారీని అదుపులోకి తీసుకోగా, లారీ డ్రైవర్లు, క్లీనర్ ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. మంగళగిరి రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మీడియాకు వివరాలు తెలిపారు.

ఆ లారీలో బహిరంగ మార్కెట్లో సుమారు 3.5 కోట్ల రూపాయలు విలువ చేసే 1201 కేజీల బరువు గల 49 ఎర్రచందనం దుంగలను ఏ4 పేపర్ బండిల్ మధ్యలో పెట్టి తమిళనాడు రాష్ట్రం నుండి అసొంకు అక్రమంగా తరలిస్తున్నట్టు తనిఖీల్లో గుర్తించామని తెలిపారు. ఫారెస్ట్ డిపార్టుమెంటుకు సమాచారం ఇచ్చి వాటిని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశామని చెప్పారు. పారిపోయిన నిందితులు లారీ డ్రైవర్ సారతి కన్నన్, అతనితో పాటుగా ఉన్న జోయ్ ప్రవీణ్ గురువారం అదుపులోకి తీసుకుని విచారించినట్టు ఎస్పీ తెలిపారు. అధిక మొత్తంలో డబ్బులు చెల్లించడంతో ఈ స్మగ్లింగ్‌కి పాల్పడుతున్నట్టు చెప్పారన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రవికుమార్, ట్రైన్ డిఎస్పి భార్గవి, నార్త్ డిఎస్పీ మురళీ కృష్ణ, సీఐలు శ్రీనివాస్ రావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేడ్కర్‌కు బీజేపీ నేతల ఘన నివాళి

విజయవాడ, మహానాడు:
భారతీయ జనతా పార్టీ(పార్టీ) దేశ వ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతి మహాపరినిర్వాన్ దివాస్ జరుపుతోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ ఏపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించింది. పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిసెంబర్ 6, 1956 న అంబేడ్కర్ పరమ పదించారు. ప్రతి సంవత్సరం ఈ రోజు ఆయన స్మృతిని గౌరవించేందుకు మహాపరినిర్వాన్ దివాస్‌గా స్మరించు కుంటున్నామని అనినారు. పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ, పల్నాడు కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచే శ్రీనివాసరావు, వివిధ హోదాల్లో వున్న నియోజకవర్గ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును ప్రారంభించిన ఏపీ చీఫ్ విప్ జీవి

బొల్లాపల్లి, మహానాడు:
రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. దీనిలో



బొల్లాపల్లి గ్రామం రామాలయం వీధిలో శుక్రవారం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సుకు ఏపీ అసెంబ్లీ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై రెవెన్యూ సదస్సు ప్రారంభించారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యలను బాధితుల నుండి అడిగి తెలుసుకుంటున్నారు. సదస్సు ఆర్డీవో, తహశీల్దార్, రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల పట్టణం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నూతనంగా సుమారు 18 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మురుగునీటి శుద్ధి కేంద్రం పనులకు స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు.

## ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కార్మిక మంత్రి వాసంశెట్టి

తిరుపతి,మహానాడు: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ గారు తిరుపతిలో గల ఈఎస్ఐ హాస్పిటల్ని అకస్మాతుగా నేటి శుక్రవారం తనిఖీ చేసారు, అదేవిధంగా హాస్పటల్ లో అడ్మిట్ అయిన పేషెంట్స్ తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు అదేవిధంగా R.O. వాటర్ ప్లాంట్ను తనిఖీ చేశారు, ఆలస్యంగా వస్తున్న సిబ్బందిని గుర్తించి వారిని హెచ్చరించడం జరిగింది, పేషెంట్స్‌కి మెరుగైన వైద్యం అందించాలని సూపరింటెండెంట్‌ని అదేవిధంగా సిబ్బందికి పలు ఆదేశాలు జారీచేశారు.



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

● బాబా సాహెబ్‌కు ఘన నివాళ్లు అర్పించిన నేతలు

మంగళగిరి, మహానాడు:
ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇక్కడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నేతలు ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బలహీన వర్గాల ఉన్నతికి, అట్టడుగు వర్గాల అభివృద్ధికి, భారతావని శ్రేయస్సుకోసం కృషి చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించి సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి హర్షణీయమన్నారు. బహుజనుల భాగ్యవిధాతగా.. అంటరాని తనాన్ని నిర్మూలించి అందరికి సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం ఆదర్శ నీయమన్నారు. ఇలాంటి గొప్ప నేతలను ఆదర్శంగా తీసుకొని.. సమాజంలో ఉన్న అసమానతలను నేటి యువత రూపుమాపాలని పిలుపునిచ్చారు. భారత దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప లిఖిత ర్యాజ్యాంగమన్నారు. ముస్లింలకు ఖురాన్, హైందవులకు భగవత్ గీత, క్రిస్టియన్లకు బైబిల్ లు పవిత్ర గ్రంథాలు అయితే భారత ప్రజలందరు ఆచరించే పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగమన్నారు. ఇటువంటి గొప్ప రాజ్యాంగంను రూపొందించిన అంబేద్కర్ కు భారత జాతి అంతా ఘన నివాళ్లు అర్పించాలన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఎమ్ఏ షరీఫ్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్ బాబు, కౌన్సిల్ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, ఛైర్మన్‌లు ఆనం వెంకటరమణారెడ్డి, నీలాయపాలెం వియజ్ కుమార్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం చౌదరి, మీడియా కో ఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, టీడీపీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్ హాజీ హసన్ బాషా, నేతలు కోడూరు అఖిల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బి.శివసాంబరెడ్డి, ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ రాజశేఖర్, ధామోదర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్
# సేవలు ఆదర్శనీయం

● మంత్రి గొట్టిపాటి రవికుమార్

సత్తెనపల్లి, మహానాడు:
కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయమని జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

పట్టణంలోని రఘురాం నగర్‌లో కోటి 30 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆల్కలీన్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోనే సామాజిక అవసరాల కోసం ఆల్కలీన్ ప్లాంట్ సత్తెనపల్లిలో తొలిసారిగా ఏర్పాటు అయిందన్నారు. పిల్లలు, రోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్ని ప్రభుత్వాలు చేయలేవని దాతల సహకారంతో ప్రజాప్రతి నిధులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. పల్నాడు ప్రాంత అభివృద్ధి కోసం నూతన పరిశ్రమల ఏర్పాటుకు కన్నా లక్ష్మీనారాయణతో చర్చించినట్టు ఆయన చెప్పారు. కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిభవంతులైన విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహకారం అందించడమే కాకుండా వైద్య శిబిరాలు పేదలకు మేలు చేసే సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాంశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు, ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి కోసం రోగులు పడుతున్న ఇబ్బందులు చూసి ఆల్కలీన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆలోచన వచ్చిందన్నారు. కడపలో ఇలాంటి ప్లాంట్ ఉందని ఆ ప్లాంట్ పనితీరును పరిశీలించి పకడ్బందీగా సత్తెనపల్లిలో ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఆల్కలీన్ వాటర్ ను ప్రభుత్వ పాఠశాలలకు పక్కాగా అందించడంలో భాగంగా విద్యార్థుల సంఖ్యను బట్టి స్టీల్ క్యాన్ లను అందిస్తున్నట్టు చెప్పారు.



ప్రజలకు కూడా తక్కువ ధరకు అందిస్తామన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు. వసతి గృహాలు ప్రభుత్వ ఆసుపత్రులు రామకృష్ణాపురంలోని గురుకుల పాఠశాలలకు ఆల్కలీన్ వాటర్ ను అందించబోతున్నట్లు చెప్పారు. క్రమంగా నియోజకవర్గ అంతా ఈ సేవలను విస్తరిస్తామన్నారు.

కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆల్కలీన్ వాటర్‌ను ఉచితంగా పంపిణీ చేయడం ఆదర్శనీయమన్నారు. ఇలాంటి సేవ మిగిలిన వారిలో ప్రేరణ ఇస్తుందన్నారు. సామాన్య ప్రజలకు కూడా ఆల్కలీన్ నీటిని అందించే ఆలోచన చేయాలని వారు కోరారు. కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, మాజీ మేయర్ కన్నా నాగరాజు, కన్నా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రజిని, సజ్జల రామకృష్ణారెడ్డి
# మా భూములు కబ్జా చేశారు...

● పోలీసు స్టేషన్‌లో యడవల్లి దళిత, గిరిజన రైతులు, బీఎస్పీ నాయకుల ఫిర్యాదు

చిలకలూరిపేట, మహానాడు:
వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో యడవల్లి దళిత, గిరిజన రైతుల గ్రానైట్ భూములకు సంబంధించిన సొసైటీ భూమి 416 ఎకరాల భూమిని 1975 వ సంవత్సరంలో సొసైటీ రిజిస్ట్రేషన్ చేసి సింగిల్ పట్టాదార మొత్తాన్ని అక్కడ ఉన్న కుటుంబాలు సాగు చేసుకునే విధంగా అప్పటి కలెక్టర్ ఇచ్చారని యడవల్లి దళిత, గిరిజన రైతులు, బీఎస్పీ నాయకులు మీడియాకు తెలిపారు. అయితే, మాజీ మంత్రి విడదల రజిని వ్యక్తిగత పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి మీకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పిస్తామని నమ్మించారని చెప్పారు. వారి వద్దనున్న సొసైటీ ఒరిజినల్ పుస్తకాలు, ఆ సొసైటీ సంబంధించిన మొత్తం ఒరిజినల్ రికార్డులు తీసుకెళ్లి రామ



కృష్ణారెడ్డికి ఇవ్వగా వారి ఇరువురు కలిసి యడవల్లిలోని ఉన్న ఎస్సీ, ఎస్టీ కాలనీలో వాళ్లపై తప్పుడు కేసులు బనాయిస్తామని బెదిరించారని తెలిపారు.

ఇలా వారిని ప్రలోభాలకు గురిచేసి మీకు ఆ భూమికి సంబంధం లేదని, ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని చెప్పారు.

ఇక నుండి ఆ భూముల ఊసె ఎత్తితే మీ అందరిపై కేసులు పెట్టి లోపల పడేస్తామని బెదిరించారని బాధితులు తెలిపారు. వారి ప్రభుత్వ ఉన్నందువల్ల అన్యాయంపై బయటికి రాలేకపోయామని కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని బాధితులు కోరు కుంటున్నారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జగన్మోహన్ రావు, నల్లపు కోటేశ్వరరావు, యడవల్లి దళిత భూ పోరాట సమితి నాయకులు కాకాని రోశయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, మహానాడు:
వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి.. సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు నిర్ణయాన్ని తొలుత సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఆ తర్వాత భాస్కర్ రెడ్డి బెయిల్ ను రద్దు చేయాలని




కోరూతూ వివేకా కుమార్తె సునీత సుప్రీం కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. సునీత పిటిషన్ పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ప్రతివాదులు భాస్కర్ రెడ్డి, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. గతంలో సీబీఐ దాఖలు చేసిన భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ ను సునీత పిటిషన్ తో జతచేస్తూ నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

వినుకొండ, మహానాడు: మండలంలోని చీకటి గలపాలెం అడ్డరోడ్డు వద్ద శుక్రవారం తెల్లవారుజామున సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. జాతీయ రహదారిపై బొలెరో వాహనం పంచరై ప్రమాదానికి గురవుతున్న సమయంలో వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం యారంవారి పాలెం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి(50) మరొక వ్యక్తి మృతి చెందారు.



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు,రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, తదితరులు.



పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పలువురి నేతలతో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు.



## కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం

● ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు, మహానాడు:
అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఘన నివాళులర్పించారు. అనంతరం రూ. 25 లక్షల సీఎమ్ఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బూర్ల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పేదల అపద్భాందవుడు అంబేద్కర్ అయితే నేడు పేదల పెన్నిధి చంద్రబాబు అని అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ఆపదలో ఉన్నవారిని అదుకోవడమే తెలుగుదేశం లక్ష్యం. నల్లమడ, గుంటూరు ఛానల్, గుంటూరు నగరాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రత్తిపాడులో సెంట్రల్ లైటింగ్, ఓల్డ్ మద్రాస్ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు. గోరంట్ల మంచినీటి పథకం 2నెలల్లో పూర్తి చేసి నియోజకవర్గ గ్రామాలకు తాగునీరు అందిస్తాం.



గుంటూరులోని లాడ్జి సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనంద బాబు, మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల మ్యాని, చిట్టీబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

06

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, డిసెంబర్ 2024 ||


## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

- ప్రజాదర్బార్‌లో దివ్యాంగుల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి లోకేష్

**ఉండవల్లి, మహానాడు:** దైనందిన జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ట్రైసైకిళ్లు అందించి ఆదుకోవాలంటూ దివ్యాంగులు చేసిన విజ్ఞప్తికి మంత్రి నారా లోకేష్ మానవత్వంతో స్పందించారు.

అక్టోబర్ 18న విశాఖలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో భీమునిపట్నం పెద్ద నాగమయ్యపాలెంకు చెందిన రీసు చిన్న, రీసు సంధ్య, రీసు సాయి మంత్రి నారా లోకేష్ ను కలిశారు. తమకు పూర్తిస్థాయి అంగవైకల్యం పింఛనుతో పాటు ట్రైసైకిళ్లు అందించాలని విన్నవించారు. తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్ ట్రై సైకిళ్ల పంపిణీకి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో విశాఖ టీడీపీ నేతల సమక్షంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందించారు. తమ విజ్ఞప్తికి స్పందించి అండగా



నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.200 కోట్ల విలువైన భూములు పెద్దిరెడ్డి కబ్జా!

- శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనం స్థానంలో నూతన భవనం నిర్మించాలి
- 50వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

**ఉండవల్లి, మహానాడు:**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు విన్నపాలు వెల్లువెత్తాయి. ఉండవల్లిలోని నివాసంలో 50వ రోజు ప్రజాదర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

### మాజీ మంత్రి పెద్దిరెడ్డి రూ.200 కోట్ల విలువైన భూములు కబ్జా చేశారు

వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారం అండతో అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 15 కుటుంబాలకు చెందిన రూ.200 కోట్ల విలువైన భూములను నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని పట్టణానికి చెందిన బాసాని సునీత, రెడ్డి గోపాల నాయుడు దంపతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. మదనపల్లె లేడీ డాన్ కట్టా సులోచనను బినామీగా పెట్టి ఫోర్జరీ డాక్యుమెంట్లతో పట్టణంలో రూ.10 కోట్ల విలువైన తమ 50 సెంట్ల భూమిని ఆక్రమించి వేధిస్తున్నారని మంత్రి ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు.

రెండు రోజుల క్రితం మాజీ మంత్రి పెద్దిరెడ్డి, సులోచన అనుచరులు తమ స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి తాము నిర్మించుకున్న ప్రహరీ గోడ, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన తమపై అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు అనుచరులతో భౌతికదాడులకు దిగుతున్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదన్నారు. విచారించి తమ భూములను కాపాడటంతో పాటు ప్రాణరక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని గంగవల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటుచేయాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పోచవరం పంచాయతీలో కలిసి ఉన్న గంగవల్లి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పక్కనే మున్నేరు నది ప్రవహిస్తున్నా తమ గ్రామానికి తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. గత టీడీపీ పాలనలో గంగవల్లిలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసినా వైసీపీ ప్రోద్బలంతో ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గంగవల్లిని ప్రత్యేక పంచాయతీగా చేయాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా టిప్పర్ లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఓవర్ లోడ్, మైనింగ్ బిల్లులు, రవాణ తదితర విషయాల్లో కొంతమంది దళారులు, మైనింగ్ క్వారీ యజమానులు బిల్లులు లేకుండా వాహనాలను నడుపుతూ టిప్పర్ వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్ ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థపై లక్షల కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని.. ఓవర్ లోడ్, అనధికార మైనింగ్ వల్ల చిన్న, సన్నకారు టిప్పర్ యజమానులు జరిమానాలు, అధికారుల వేధింపులు తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. తమ సమస్యలు పరిష్కరించి అండగా నిలవాలని కోరారు.

ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న 117 మంది వర్క్ షాప్ అటెండర్స్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పునరుద్ధరించాలని ఏపీ పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ వర్క్ షాప్ అటెండెంట్స్ స్టాప్ అసోసియేషన్(ఏపీ పీసీడబ్ల్యూఏఎస్ఏ) ప్రతినిధిలు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత 18 ఏళ్లుగా చాలీచాలనీ జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జీవో 8ని అనుసరించి 22 మందిని మాత్రమే రెగ్యులర్ చేశారని, మిగిలిన వారికి కూడా న్యాయం చేయాలని కోరారు.

శిథిలావస్థకు చేరుకున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం స్థానంలో నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం గట్టుగూడెంకు చెందిన స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. 1976 ఏడాదిలో నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, పెచ్చులూడి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

కోవిడ్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై చూపు కోల్పోయిన తమ కుమార్తెకు ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన కే.దాసు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివే సమయంలో కోవిడ్ తో పాటు డెంగ్యూ వ్యాధి కూడా సోకి తమ కుమార్తె చూపు కోల్పోయిందని, ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కన్నీటిపర్యంతమయ్యారు. పరిశీలించి తగిన ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

### ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులో పేరు అనుసంధానంతో సకాలంలో వైద్యం అందింది

ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులో పేరు అనుసంధానించడంతో తమ కుమార్తెకు సకాలంలో వైద్యం అందిందని ఎన్టీఆర్ జిల్లా కొండపల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాసరావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముక్కు ఇన్ ఫెక్షన్‌తో తీవ్ర అనారోగ్యానికి గురైన తమ కుమార్తె పలగాని అనూషకు తక్షణమే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు.

అయితే వివాహం అయిన తర్వాత తమ కుమార్తె పేరును ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులో తొలగించారు. దీంతో ప్రజాదర్బార్ లో మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. తక్షణమే స్పందించిన సిబ్బంది.. భర్త కుటుంబానికి చెందిన ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులో ఆమె పేరు అనుసంధానించారు. దీంతో వైద్యులు ఆరోగ్యశ్రీ కింద ఆమెకు ఆపరేషన్ నిర్వహించడంతో కోలుకున్నారు.

సకాలంలో స్పందించి ఆదుకున్న మంత్రి నారా లోకేష్‌ను ప్రజాదర్బార్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.





















జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
07
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, డిసెంబర్ 2024 ||

# బంగ్లాదేశ్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్

- చిన్మయ్ కృష్ణ ప్రభు విషయంలో బంగ్లాదేశ్ తీరుపై ఆగ్రహం
- యావత్ ప్రపంచ స్పందనతో మానవత్వాన్ని చాటాల్సిన అవసరంపై పవన్ పిలుపు



**అమరావతి, మహానాడు:** ఇస్కాన్‌కు చెందిన బంగ్లాదేశ్ స్వామి చిన్మయ్ కృష్ణ ప్రభు విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ దేశానికి వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొడుతున్నారన్న కారణంగా చిన్మయ్ కృష్ణ ప్రభును బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టిన సంగతి తెలిసిందే. అయితే, అతనికి ఎలాంటి న్యాయపరమైన సాయం చేయడం లేదు. జైల్లో ఆయనను హింసిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ ఆయనకు మద్దతుగా గతంలోనూ మాట్లాడారు. తాజాగా మరోసారి ఆయన చిన్మయ్ కృష్ణ ప్రభు కోసం ప్రపంచం అంతా స్పందించాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తూ శుక్రవారం సుదీర్ఘమైన ట్వీట్ పెట్టారు.

### కసబ్ ఉదంతాన్ని గుర్తుచేస్తూ...

ముంబై దాడుల్లో పట్టుబడిన అత్యంత క్రూరమైన ఉగ్రవాది కసబ్ విషయంలో మనం (భారతదేశం) అత్యంత ప్రజాస్వామ్యంగా వ్యవహరించామని.. అన్ని రకాల న్యాయ సహాయాలు అందేలా చూశామని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో గుర్తు చేశారు. తన ట్వీట్ లో కేస్ నెంబర్ వన్ గా కసబ్ అంశాన్ని ప్రస్తావించారు. అతను దేశంపై దాడికి వచ్చినప్పటికి అతనికి హక్కుల పరంగా రావాల్సినవి కల్పించారని .. మంచి పటిష్ఠమైన భద్రత కల్పించారని.. భాషాపరంగా వచ్చే సమస్యలను సైతం అధిగమించేందుకు ఏర్పాట్లు చేసి.. అన్ని అధారాలను ప్రపంచం ముందు పెట్టి శిక్షించారని అన్నారు. ఓ ఉగ్రవాది విషయంలో భారత్ ఇంత సహనంగా వ్యవహరించిన విషయాన్ని ప్రపంచం మొత్తం ఆనాడు చూసిందన్నారు. భారత్ లో ఉన్న హ్యూమన్ రైట్స్, సోషల్ టోలరెన్స్, పారదర్శక విచారణను ప్రపంచం మొత్తం గమనించిందని గుర్తుచేశారు.

### చిన్మయకృష్ణ విషయంలో మాత్రం....

ఇక్కడ రెండో కేసు విషయానికొస్తే.. బంగ్లాదేశ్ అరెస్టు చేసిన చిన్మయకృష్ణ ప్రభు అంశాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. నోబుల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఉన్న దేశంలో హిందువుల కోసం గొంతెత్తిన చిన్మయ్ కృష్ణ ప్రభును అరెస్టు చేశారని.. దేశ ద్రోహం కేసులు పెట్టారని గుర్తు చేశారు. ఆయనకు న్యాయపరంగా ఎలాంటి అవకాశాలు లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం కోర్టులోనూ హాజరు పెట్టడంలేదన్నారు. పారదర్శక విచారణకు అవకాశం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### అందరూ స్పందించాలని పవన్ పిలుపు

ఈ అంశంపై ఇప్పుడు ప్రపంచం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉందని పవన్ స్పష్టం చేశారు. సూడో సెక్యూలరిస్టులు, మానవహక్కుల ఛాంపియన్లుగా ప్రకటించుకునేవారు, ప్రపంచ లీడర్లుగా కిరీటాలు పెట్టుకున్నవారు ఇప్పుడు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. సందర్భాలను బట్టి న్యాయం వేర్వేరుగా ఉంటోందని ప్రశ్నించారు. చిన్మయ్ కృష్ణ ప్రభుకు కనీస హక్కులు కల్పించాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ప్రపంచం మొత్తం ఈ విషయం పై స్పందించాల్సి ఉందని.. మానవత్వం అనేది ఈ 'స్పందన' పైనే ఆధారపడి ఉందన్నారు.

# కార్మికుల భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- భద్రత పట్ల పరిశ్రమల యాజమాన్యాలు చిత్తశుద్ధితో పనిచేయాలి
- జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తాం
- పరిశ్రమలకు అనుగుణంగా మానవ వనరుల కల్పనకు చర్యలు
- రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, బాయిలర్స్ , ఈఎస్ఐ ఆరోగ్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**తిరుపతి, మహానాడు:** కార్మికుల భద్రతే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, బాయిలర్స్, ఈఎస్ఐ ఆరోగ్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో శుక్రవారం సేఫ్టీ వెల్ఫేర్ ఆఫ్ వర్కర్స్, ఇతర అంశాలు, పరిశ్రమల శాఖపై కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తో కలిసి మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. పరిశ్రమల యాజమాన్యం, కార్మికులు తమకు రెండు కళ్ళులాంటివన్నారు. భద్రత పట్ల పరిశ్రమల యాజమాన్యాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమం, ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ గతంలో తిరుపతిలో పారిశ్రామిక భద్రతను పెంచే చర్యలను సూచించడానికి ఉన్నత స్థాయి కమిటీ చైర్ పర్సన్ వసుధా మిశ్రా ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని తెలిపారు. మేజర్ ఆక్సిడెంట్ హాజర్డ్స్ ఫ్యాక్టరీల యాజమాన్యాలతో (ఎంఎహెచ్) సమీక్ష సమావేశం గత నాలుగు నెలలో జిల్లాలో ఆకస్మిక ప్రమాదాలు జరిగి అందులో ముగ్గురుని కోల్పోయామని తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని కార్మికులకు ప్రమాదాలపై ప్రతి రెండునెలలకు ఒకసారి అవగాహన కల్పించాల్సిన బాధ్యత పరిశ్రమల యజమాన్యాలపై ఉందన్నారు.

ఈ సందర్భంగా పలు పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నందున ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ లేబర్ కమిషనర్ బాలు నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, రామకృష్ణ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, ఓంకార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ చిన్న లాలప్ప, బాయిలర్ ఇన్స్పెక్టర్, వరప్రసాద్, ఈఎస్ఐ అధికారులు, పరిశ్రమలు, ప్రమాదకరమైన పరిశ్రమల యాజమాన్య సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్

- వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది
- అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసింది
- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించిన మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**హైదరాబాద్,మహానాడు:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు.

దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు.

వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఘనమైన కీర్తి ని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి "డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్" అని పేరు పెట్టుకున్నామని తెలిపారు.

అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు చేసిందన్నారు.

దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

### రాష్ట్రంలోని పంచాయతీలకు
# పురస్కారాలు

- నాలుగు విభాగాల్లో అవార్డులు
- సర్పంచ్‌లకు ఉప ముఖ్యమంత్రి అభినందనలు

**అమరావతి, మహానాడు:** కేంద్ర ప్రభుత్వం అందించే దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డుల్లో ఆంధ్ర ప్రదేశ్ నుంచి నాలుగు పంచాయతీలు అగ్ర స్థానంలో నిలిచి పురస్కారాలు కైవసం చేసు కున్నాయి. హెల్దీ పంచాయత్ అనే విభాగంలో చిత్తూరు జిల్లాలోని బొమ్మ సముద్రం, వాటర్ సఫిషియెంట్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని న్యాయంపూడి, క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని తగరంపూడి, సోషల్లీ జస్ట్ అండ్ సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్ళ పంచాయతీలు అవార్డులు పొందాయి.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ పురస్కారాలు పొందిన పంచాయతీలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర పంచాయతీలకు పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఈ క్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీలు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి. పురస్కారాలు సాధించి గొప్ప విజయాన్ని పొందిన పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికీ అభినందనలు. క్షేత్ర స్థాయిలో స్థానిక సంస్థల పాలనను బలోపేతం చేసి సుస్థిర అభివృద్ధి సాధనకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా మన రాష్ట్ర గ్రామ పంచా యతీలు దృఢచిత్తంతో, అంకితభావంతో పని చేస్తున్నాయి అన్నారు.




# 'పుష్ప-2'పై ఎన్‌హెచ్‌ఆర్సీకు ఫిర్యాదు

**ఢిల్లీ:** అల్లు అర్జున్ హీరోగా నటించిన 'పుష్ప-2' సినిమాపై న్యాయవాది ఇమ్మినేని రామారావు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్సీ దీనిపై దర్యాప్తు జరపనుంది.

రద్దీని ముందే అంచనా వేసే అవకాశం ఉన్నా.. పోలీసులు సరైన రీతిలో స్పందించకపోవడంపైనా రామారావు అసహనం వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారంటూ ఫిర్యాదులో తెలిపారు. చిక్కడపల్లి పోలీసులు అత్యుత్సాహంతో లాఠీ చార్జ్ చేయడం, ముందస్తు జాగ్రత్తలేమీ తీసుకోకపోవడంతోనే మహిళ మృతి చెందినట్టు పిటిషనర్ ఆరోపించారు.

# సాయి రెడ్డి.. ఇప్పుడు చెప్పండి.. ఎవరు ఎవరి బినామీ?

- ఎవరి హయాంలో ఎవరికి లబ్ధి చేకూర్చారు?
- ఎందుకు అదనపు లబ్ధి చేకూర్చారు?
- ఈ అదనపు వెసులుబాటు కల్పించడానికి ఏ మూటలు అందుకున్నారు?
- ఆరోజు ఆ కుటుంబ ఆడిటర్ తమరే కదా?



**(రాజేష్ అప్పసాని)**

విజయసాయిరెడ్డి ప్రెస్ మీట్ చూసాను. కాకినాడ పోర్ట్ ఏర్పాటు జరిగిన 1997 నుండి విచారణ జరగాలి అంటున్నారు. కేవీ రావు గారు చంద్రబాబు గారి బినామీ అంటున్నారు. ఇదే విషయాన్ని ఆరోజుల్లో వైఎస్ఆర్ కూడా ప్రస్తావించి, చంద్రబాబు మీద కోర్టులో కేసు వేసి మళ్ళీ ఉపసంహరించుకున్నారు..

అలాగే జగన్ అరెస్టు ఆయిన తరువాత వైఎస్ విజయలక్ష్మి గారు కూడా హైకోర్టులో చంద్రబాబుగారు అవినీతి చేశారు. అక్రమ ఆస్తులు సంపాదించారు అని ఇదే కేవీ రావుతో లింక్ పెట్టి ఆరోపణ చేశారు. హైకోర్టు ఇవి ఆధారాలు లేని గాలి ఆరోపణలు అని నిర్ధారించుకుని కేసు కొట్టేశారు. ఆ తరువాత మళ్ళీ సుప్రీమ్ కోర్ట్ కి వెళ్ళారు అక్కడ కూడా ఇదే విధంగా కొట్టేసారు..

ఇది ఒక అంశం అయితే, వాస్తవంగా ఈ పోర్టుకి అనుమతి ఇచ్చిన చంద్రబాబు గారి ప్రభుత్వం.. పోర్టు యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం, పోర్టు ఆపరేషన్ లోకి వచ్చిన 1999 నాటి నుంచి.. రాబోయే 20 సంవత్సరాలు అంటే 2019 వరకు ఈ పోర్టు యాజమాన్య హక్కులు కేవీ రావు గారి చేతిలో ఉంటాయి.

తర్వాత రెండు సార్లు ఒక్కోసారి 5 ఏళ్ల పాటు ఎక్స్టెండ్ ( టైమ్ పొడగింపు ) చేసుకునే అవకాశం కల్పించారు..అంటే మొత్తంగా 30 సంవత్సరాలు మాత్రమే, పోర్టు యాజమాన్య హక్కులు వారికి ఉంటాయి. ఆ తరువాత 2029 నాటికి పూర్తి హక్కులతో పోర్టు ప్రభుత్వానికి స్వాధీనం అవుతుంది. ఇది వీళ్ళు చంద్రబాబుగారి బినామీ అని చెప్తున్న కేవీ రావు సంస్థతో చంద్రబాబు ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం. ఇక్కడే అసలు ట్విస్ట్ గురించి మాట్లాడుకోవాలి.

ఆ రోజుల్లో ప్రతిపక్ష నాయకుడుగా ఇవే ఆరోపణలు చేసిన వైఎస్ఆర్, 2004లో తాను సి.ఎం అవ్వగానే ఆయన నాయకత్వంలోని ప్రభుత్వం.. ఇదే కేవీ రావు గారి సంస్థకు 1999-2019 వరకు వున్న 20 ఏళ్ల వెసులుబాటును, 30 ఏళ్ల పాటు అంటే 2029 వరకు, అలాగే తర్వాత రెండు విడతలుగా ముందు వున్న 5 -5 సంవత్సరాలు స్థానంలో, 10-10 సంవత్సరాలు extend చేసుకునే అవకాశం కల్పిస్తూ ఒప్పంద కండిషన్స్ గా మార్చారు..

అంటే వీళ్ల ఆరోపణ ప్రకారం ఆయన చంద్రబాబు గారి బినామీ



అయితే ఆయన ఏమో 30 ఏళ్లకు ఒప్పందం చేసుకుంటే.. బినామీ అని ఊకదంపుడు ఆరోపణలు చేసిన ఆయన ఏమో, తానే సి.ఎం అవ్వగానే తాను మాత్రం 30 ఏళ్ల స్థానంలో 50 ఏళ్లకు వేసులుబాటు కల్పించారు వైస్సార్ .

మిస్టర్ విజయ సాయి రెడ్డి ఇప్పుడు చెప్పండి ఎవరు ఎవరి బినామీ ఎవ రి హయంలో ఎవరికి లబ్ధి చేకూర్చారు? ఎందుకు అదనపు లబ్ధి చేకూర్చారు? ఈ అదనపు వెసులుబాటు కల్పించడానికి ఏ మూటలు అందుకున్నారు? అన్నట్టు ఆరోజు ఆ కుటుంబ ఆడిటర్ తమరే కదా? ఈ మూటలు లెక్కల్లో సర్దుబాటు తమరే చేసి ఉండాలి!

సరే తమరు డిమాండ్ చేసినట్టు చంద్రబాబు గారి బినామీకి, ఈ 50 ఏళ్ల అనుమతి ఇచ్చిన ఆయన మీద కూడా మొట్ట మొదట విచారణ చేద్దాము. ఆయన పేరిట చెలామణి అయ్యే నీబోటి భజన బ్యాచ్‌కి సమన్లు ఇవ్వాలా? లేకుంటే ఆయన వారసత్వాన్ని క్లెయిమ్ చేసుకున్న కొడుక్కి ఇవ్వాలో ఈలోగా డిసైడ్ చేసుకోండి.





### ముంపు పరిహారంలో
# అవకతవకలు

- అక్రమంగా పరిహారం కొట్టేశారంటూ పులిచింతల నిర్వాసితుల ఫిర్యాదు
- రేషన్ మాఫియాపై ఫిర్యాదు చేస్తే చంపేస్తామంటూ బెదిరింపులు
- గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్న బాధితులు

**మంగళగిరి, మహానాడు:**

తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ లు ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు విని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గ్రామాల్లోనే శుక్రవారం నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం అయ్యాయని.. ప్రజలు దీన్ని గమనించి భూ సమస్యలను అక్కడే పరిష్కరించుకునేలా ప్రయత్నించాలని సూచించారు. అక్కడ పరిష్కారం కాని పక్షంలో టీడీపీ కేంద్ర కార్యాలయానికి రావాలని సూచించారు.

- గుంటూరు జిల్లా బెల్లంకొండ మండలం ఎమ్మాజీ గూడెంకు చెందిన పులిచింతల నిర్వాసితులు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని ముంపు బాధితుల పరిహార పంపిణీలో అవక తవకలు జరిగాయని.. 45 మంది అక్రమార్కులకు అధికారులు అప్పనంగా డబ్బులు కట్టబెట్టారని దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని ఆగ్రామానికి చెందిన నిర్వాసితులు డిమాండ్ చేశారు.
- అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం స్టాక్ పాయింట్ లో రేషన్ బియ్యం గోడౌన్ నుండి రేషన్ మాఫియా బియ్యాన్ని తరలిస్తున్నారని ఫిర్యాదు చేస్తే.. పోలీసులు పంటించుకోక పోవడంతో.. నింధితులు తమను చంపేస్తామని బెదిరిస్తున్నారని అధికారులు రేషన్ మాఫియాను పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పొలినాటి వీరబాబు అనే వ్యక్తి నేతలు ఫిర్యాదు చేశారు.
- బాపట్ల జిల్లా నగరం మండలం అల్లపర్రు గ్రామానికి చెందిన తూమాటి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ.. తాము కొనుగోలు చేసి రిజిస్ట్రర్ చేయించుకున్న పొలంలో అక్రమంగా మట్టిని తోలడమే కాకుండా తమపై వంకాయల సురేష్ అతని భార్య దాడికి దిగారని వారిపై చర్యలు తీసుకొని తమ భూమిని తమకు దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కొత్తవలసకు చెందిన తీగల వెంకట రమణాజీ రావు విజ్ఞప్తి చేస్తూ.. తన స్థలంలో రోడ్లు వేస్తూ కాలువలు తొవ్వుతున్నారని.. అక్రమాన్ని ప్రశ్నిస్తే తమను బెదిరిస్తున్నారని.. భూ కబ్జా దారుల నుండి తమకు ప్రాణ హాని ఉందని.. తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని.. నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని తూమాటి అచ్చయ్య విజ్ఞప్తి చేశారు.





# అంబేద్కర్‌కు ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు నివాళులు

**అమరావతి,మహానాడు:**

భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అసెంబ్లీ సమావేశ మందిరంలో రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా అంబేద్కర్ అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో రాజ్యాంగాన్ని రచించుటలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు.

ఆనాడు సమాజంలోని పలు కులాల వెనుకబాటు తనాన్ని గుర్తించి త్వరితగతిన ఆయా కులాల వెనుకాటు తనాన్నిరూపు మాపేందుకు రాజ్యాంగంలో ప్రత్యేకంగా రిజర్వేషన్లను పొందుపర్చారని అన్నారు.మన దేశానికి ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందని ఉప సభాపతి పేర్కొన్నారు.

నేడు దేశమంతా అంబేద్కర్ సేవలను కొనియాడుతోందని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.అంబేద్కర్ సేవలకు గుర్తుగా మన రాష్ట్రంలో ఒక జిల్లా పేరును అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని ఉప సభాపతి రఘురామ కృష్ణ రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఇంకా పలువురు అసెంబ్లీ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్ని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.













జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

8

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, డిసెంబర్ 2024 ||






# దేశంలో మ్యూజిక్ టూరిజం!

- మార్గదర్శక టెంప్లేట్ రూపకల్పన
- సంగీతానికి ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి ఉంది
- భారత దేశాన్ని ప్రపంచ సాంస్కృతిక పర్యాటకానికి కేంద్రంగా మారుస్తాం
- సంగీతానికి ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఆకర్షించే శక్తి
- భావితరాలకు సంస్కృతి సంప్రదాయాలను అందించాలి
- కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంతో తెలుగు సంస్కృతికి పునఃవైభవం
- భారతదేశ సాంస్కృతిక గొప్పతనానికి వేదిక కృష్ణవేణి సంగీత నీరాజనం
- కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి

**విజయవాడ, మహానాడు:** కర్ణాటక సంగీతంలో అనాదిగా వస్తున్న సంప్రదాయాలను, తెలుగు సంస్కృతికి, సాహిత్యానికి గల గాఢ అనుబంధాన్ని చాటిచెప్పే ఉత్సవం కృష్ణవేణి సంగీత నీరాజనం అని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో శుక్రవారం చేపట్టిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ముందుగా అందరికీ నమస్కారం అని తెలుగులో చెప్పారు. అనంతరం కృష్ణవేణి సంగీత నీరాజనం 2వ ఎడిషన్ ప్రారంభోత్సవంలో మీ అందరితో కలిసి పాల్గొనడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి జీవం పోయడంలో కృషి చేసిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ లు, రాష్ట్ర టూరిజం శాఖ అంతేకాకుండా ఎంతో అంకిత భావంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు నా హృదయ పూర్వక అభినందనలు అన్నారు.

కొన్ని వారాల క్రితం, కర్ణాటక సంగీతంలో మైసూరు సంగీత సుగంధ ఉత్సవంలో భాగమయ్యే అవకాశం నాకు లభించింది. ఈరోజు ఇక్కడ కృష్ణవేణి సంగీత నీరాజనంలో, కర్నాటక సంగీతానికి తెలుగు భాష, సాహిత్యం, అన్నమాచార్య, రామదాసు, త్యాగరాజు, మరెన్నో గొప్ప స్వరకర్తల పై మేం మా దృష్టిని మరల్చామన్నారు. కేరళలోని ట్రావెన్‌కోర్ రాయల్టీ అమూల్యమైన సహకారం, ప్రత్యేకించి స్వాతి తిరునాల్, కొన్ని అత్యంత అద్భుతమైన కర్నాటక కృతు లను స్వరపరిచారు. ఇది కేరళలో ఇలాంటి పండుగకు ఇతివృత్తం కావచ్చునన్నారు. ఇటువంటి సంఘటనలు ఈ సంప్రదాయాలకు నివాళులర్పించడం మాత్రమే కాకుండా, ప్రాంతాల అంతటా మన సాంస్కృతిక వారసత్వం పరస్పర అనుసంధానంపై మరింతగా పెంచుతాయన్నారు.

కర్ణాటక సంగీత సౌందర్యాన్ని శ్రీకాకుళం, అహోబిలం, మంగళగిరి, రాజమండ్రి, తిరుపతి వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి ఆధ్యాత్మిక, వారసత్వ ప్రదేశాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలనే నిర్ణయాన్ని నేను ఎంతో అభినందిస్తున్నానన్నారు. అలా చేయడం ద్వారా, ఈ పండుగ సారాంశం కేవలం పట్టణ కేంద్రాలలోనే కాకుండా చిన్న పట్టణాలలో కూడా అనుభూతి చెందుతుందని నిర్వాహకులు నిర్ధారిస్తారు, సంగీతం, వార సత్వం, స్థానిక సంఘాల మధ్య లోతైన సంబంధాన్ని పెంపొందించారన్నారు. ఆధ్యాత్మికత, చరిత్రతో నిండిన ఈ వేదికలు, కర్ణాటక సంగీతం దైవిక కళకు సరైన నేపథ్యాన్ని అందించామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు దేశం సాంస్కృతిక ప్రాధాన్యతను సంరక్షించడంలో మరియు ప్రోత్సహించడంలో సహాయపడతాయన్నారు.

ప్రపంచవ్యాప్తంగా భారతదేశ చరిత్ర, సంస్కృతి పట్ల విస్తృతమైన ఉత్సాహాన్ని పేర్కొంటూ, అంతర్జాతీయ పర్యటనల నుండి తన పరిశీలనలను ప్రధాని మోదీ పంచుకున్నారన్నారు. భారతీయ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది! నేను ఎక్కడికి వెళ్లినా, మన చరిత్ర, సంస్కృతి పట్ల నాకు అపారమైన ఉత్సాహం కనిపిస్తుందన్నారు. ఇది చాలా సంతోషకరమైనదని ఆయన వ్యాఖ్యానించారన్నారు. ఈ ప్రపంచ ప్రశంస తన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. భారతదేశం సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంపదలను రక్షించడం, ప్రోత్సహించడం ద్వారా, దేశీయంగా, ప్రపంచవ్యాప్తంగా భారతీయ చరిత్ర, సంస్కృతిపై అవగాహనను సుసంపన్నం చేయడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి, ప్రోత్సహించడానికి పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు ఎంతో తోడ్పాటును అందిస్తోందన్నారు. కర్నాటక సంగీతం, తెలుగు సంప్రదాయాల పట్ల ఆమెకున్న గాఢమైన ప్రశంసలు కృష్ణవేణి సంగీత నీరాజనం భావనను ప్రేరేపించాయన్నారు. ఈ ఉత్సవాలను నిర్వహించడం ద్వారా, పర్యాటక మంత్రిత్వ శాఖ "మ్యూజిక్ టూరిజం" కోసం ఒక మార్గదర్శక టెంప్లేట్‌ను రూపొందిస్తోందన్నారు. సంగీతానికి ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఆకర్షించే శక్తి ఉంది. ఈ పండుగలు మన దేశాన్ని సాంస్కృతిక పర్యాటకానికి ప్రపంచ కేంద్రంగా ఉంచుతాయన్నారు. అవి మన గొప్ప సంగీత సంప్రదాయాలకు, విస్తృత ప్రేక్షకులకు మధ్య వారధిగా పనిచేస్తాయన్నారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సంగీతం, సంస్కృతి, పర్యాటకం, ఆధ్యాత్మిక సంపదను ప్రదర్శించడం ద్వారా "సంగీత పర్యాటకాన్ని" ప్రోత్సహిస్తోన్న మహత్తర కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. కర్ణాటక సంగీతం, సాంప్రదాయ హస్తకళలు, వంటకాల వారసత్వానికి గొప్ప వేదికగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం నిలుస్తుందన్నారు.

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల ఆర్థిక సలహాదారు జ్ఞాన భూషణ్ మాట్లాడుతూ శుక్రవారం నుండి మూడు రోజుల పాటు (డిసెంబర్ 6,7,8,తేదీల్లో) కార్యక్రమం జరుగుతుందన్నారు. 3 రోజుల్లో 35 ప్రదర్శనలు, 140 మంది ప్రతిభావంతులైన కళాకారులు, అనుభవజ్ఞులైన మేస్ట్రోలతో ప్రదర్శనలు ఉంటాయన్నారు.. నాగ స్వరం, హరికథ, వోకల్, నామ సంకీర్తన కార్యక్రమాలతో పాటు ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భారతదేశ చరిత్ర, సంస్కృతి, కళలు ప్రతిబింబించేలా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాలు ప్రతి ధ్వనిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏ రాష్టంలో అయితే కళలు విలసిల్లుతాయో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కళలు, సంస్కృతి దేదీప్యమానంగా వెలుగొందుతాయన్నారు. రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ రాష్ట్ర కళలు, సంగీతం, సంస్కృతి, సంప్రదాయాలను అద్భుతంగా వివరించి చెప్పిన తేజస్వి సంగీతం గొప్పదనాన్ని చక్కగా వర్ణించారు. మలయాళంలో కేంద్ర మంత్రి సురేష్ గోపి ని పొగడ్తలతో ముంచెత్తారు.. సంగీతం గొప్పతనాన్ని తేజస్వి చెప్పిన తీరుపై సభికుల్లో ఉత్సాహాన్ని నింపింది.. ఆమె ఉపన్యాసంపై కేంద్ర మంత్రి సురేష్ గోపి ప్రశంసలు కురిపించారు..

కార్యక్రమంలో టూరిజం శాఖ సెక్రటరీ వినయ్ చంద్, ఎండి కె.ఆమ్రపాలి, కేంద్ర, రాష్ట్ర టూరిజం అధికారులు పాల్గొన్నారు. తొలుత తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆహార, చేనేత, హస్తకళలు ఉత్పత్తులు ప్రదర్శించిన స్టాల్స్ ను పరిశీలించిన వారిలో కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి టూరిజం శాఖ ఉన్నతాధికారులు, తదితరలు ఉన్నారు.

# 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం

- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**బొండపల్లి, మహానాడు:** రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లా, బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో రెవెన్యూ సదస్సులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను అంతకుముందు పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇది గొప్ప సదవకాశామని, దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ-గవర్నెన్స్ విధానంలో వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని మంత్రి లోకేశ్ రూపొందిస్తున్నారని, వాట్సాప్ ద్వారానే తమకు కావాల్సిన ధ్రువపత్రాలను, ఇతర సేవలను పౌరులు పొందవచ్చునని మంత్రి తెలిపారు.

కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వ సేవల్ని పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని, ప్రజలు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని 968 రెవెన్యూ గ్రామాల్లో కూడా సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు.

జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, రోజుకో గ్రామం చొప్పున మొత్తం 33 రోజులపాటు సదస్సులను నిర్వహించేందుకు షెడ్యూల్‌ను రూపొందించామని తెలిపారు. ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. చిన్న సమస్యలైన కూడా అర్జీ అందజేయవచ్చునని చెప్పారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ప్రమీలా గాంధీ, ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ సుధారాణి, సర్వేశాఖ ఏడీ రమణమూర్తి, తహశీల్దార్ డి.రాజేశ్వర్రావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**కార్పొరేషన్‌లో రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్**

విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని అయ్యన్నపేటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వినతులను ఇవ్వడానికి వచ్చిన ప్రజల సమస్యలపై ఆరా తీశారు. వారి సమస్యలను విన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి వెంటనే వారి సమస్యను పరిశీలించి రావాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. వచ్చిన కొన్ని అర్జీలపై అక్కడికక్కడే వాటిని పరిష్కరించాలని సూచించారు.

**అంబేద్కర్‌కు నివాళి**

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళి లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, సహాయ కమిషనర్ తిరుమలరావు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఆర్ ఎస్ జాన్, తహశీల్దార్ కూర్మనాథ్, కార్పొరేషన్ ఏసీపీ హరిబాబు, రమణ మూర్తి, సర్వేయర్ సింహాచలం, గ్రూప్ టెంపుల్స్ ఈవో కె.పద్మావతి, సబ్ రిజిస్ట్రార్ టి.రమేష్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ సీటు రాలేదని విద్యార్థిని ఆత్మహత్య!





**అనంతపురం, మహానాడు:** రాయదుర్గం శివారులో రైలు నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. మెడికల్ సీటు రాలేదని మనస్తాపంతోనే యువతి ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. కర్ణాటకలోని సేడంకు చెందిన తనూజ(20) చిత్రదుర్గలో చదువుతుంది. మెడికల్ సీటు రాకపోవడంతో ఇక తాను బతకలేనని తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా చెప్పింది. నిన్న సొంతూరికి వెళ్తూ రాయదుర్గం వద్ద రైలు నుంచి దూకి చనిపోయింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర సచివాలయ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మహానాడు:**

గత బిఆర్ఎస్ పాలకులు చిన్నాభిన్నం చేసి అప్పుల కుప్పగా మార్చిన ఆర్థిక వ్యవస్థను ప్రజా ప్రభుత్వం గాడిలో పెట్టింది. గత బిఆర్ఎస్ పాలకులు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 15వ తేదీ తర్వాతనే వేతనాలు ఇచ్చే దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకువెళ్లారు.

ప్రజా ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి 3,69,200 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 2 లక్షల 88 వేల మంది పెన్షన్ దారులకు మార్చ్ ఒకటో తేదీన వేతనాలు ఇస్తున్నాం. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు ఇవ్వని గత బిఆర్ఎస్ పాలకులు ప్రజా ప్రభుత్వం పైన అడ్డగోలుగా మాట్లాడటం విడ్డూరంగా ఉంది

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పుకు ఈ ఏడాది పాలనలో ప్రజా ప్రభుత్వం 52వేల 118 కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి 64516 కోట్ల రూపాయలు అప్పు, వడ్డీలు చెల్లించడం జరిగింది. అప్పులు కట్టడానికి తిరిగి మళ్ళీ అప్పులు తీసుకొచ్చే పరిస్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకువచ్చింది గత బిఆర్ఎస్ పాలకులే.

ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలో గత ప్రభుత్వం చేసిన అప్పులు వడ్డీ 64, 516 కోట్ల రూపాయలు చెల్లించడంతో పాటు, 24, 036 కోట్ల రూపాయలు క్యాపిటల్ ఎక్స్పెండిచర్ కోసం ఖర్చు చేశాం. మరో 61 వేల 194 కోట్ల రూపాయలు సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగింది.

రైతు భరోసా పథకానికి 7,625 కోట్లు, రైతు రుణమాఫీకి 2061, 7 కోట్లు, చేయూత పథకానికి 11,382 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కి 890 కోట్లు, మహాలక్ష్మి పథకంలో భాగంగా అందిస్తున్న సబ్సిడీ సిలిండర్కు 442 కోట్లు, గృహ జ్యోతి పథకానికి 1234 కోట్లు, విద్యుత్ సబ్సిడీకి 11141 కోట్లు, రైతు బీమా ప్రీమియం చెల్లింపునకు 1514 కోట్లు, బియ్యం సబ్సిడీకి 1647 కోట్లు, స్కాలర్షిప్ డైట్ చార్జీలకు 1016 కోట్లు, ఆర్టీసీకి 1375 కోట్లు, కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ పథకాలకు 2311 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లు వెల్లడించారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా శిశు సంక్షేమం కోసం 98 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ఏడాది పాలల్లో ప్రజలపై పన్నుల భారం మోపకుండా వచ్చిన ప్రతి పైసలు అర్థవంతంగా ప్రజల కోసం ఖర్చు చేశాం.

పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగ యువతీ యువకుల ఆశలను అడియాశలు చేయడమే కాకుండా ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియను అతలాకుతలం చేసి గాలికి వదిలేశారు.

గత పది సంవత్సరాల్లో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగుల జీవితాలను గాలికి వదిలేస్తే ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి 56,000 మందికి ఉద్యోగాలు ఇచ్చాం.



ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం గా యూపీఎస్సీ మోడల్ లో పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తూ విజయవంతంగా ముందుకు పోతున్నాం.

గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో జరిగిన ఆర్థిక విధ్వంసం గురించి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు చెప్పాం. విద్యుత్ రంగాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన గత బీఆర్ఎస్ పాలకులు విద్యుత్ సరఫరా గురించి సోషల్ మీడియా యూనివర్సిటీ ద్వారా ఉన్నది లేనట్టుగా.., లేనిది ఉన్నట్టుగా అసత్య ప్రచారం చేస్తూ ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేశారు.

సోషల్ మీడియాలో బీఆర్ఎస్ చేస్తున్నది తప్పుడు ప్రచారం అని ఆధారాలతో సహా మీడియా ముందుకు వచ్చి లెక్కలతో సహా బయట పెట్టడంతో ప్రజలు ఛీ కొట్టే దశకు బిఆర్ఎస్ దిగజారిపోయింది.

2024 సంవత్సరంలో 15,623 మెగావాట్లు ఉన్న గరిష్ట డిమాండ్ 2030 నాటికి 22,448 మెగావాట్లకు, 2035 నాటికి 31, 809 మెగావాట్ల డిమాండ్ పెరుగుతుందని అంచనా వేసి, దానికి అనుగుణంగా ఇంధన శాఖ ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నది.

ప్రజా ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో ఎలాంటి కోతలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ తీసుకురాకుండా గత ప్రభుత్వం గాలికి వదిలేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ తీసుకొచ్చాం.

తెలంగాణను దేశంలోనే పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా మార్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం త్వరలో సమగ్ర రెనేవబుల్ ఎనర్జీ పాలసీని తీసుకురాబోతుంది. 2030 సంవత్సరం నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి అదనంగా మరో 20 వేల మెగావాట్లు మొత్తం 40 వేల మెగావాట్ల హరిత ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేసి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది.

మహిళా స్వయం సహాయక బృందాల సాధికారత కోసం 4,000 మెగావాట్ల సౌర ఇంధన ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటులో ఈ మహిళా బృందాలను ప్రజా ప్రభుత్వం భాగస్వాములు చేస్తున్నది.

మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ఎనర్జీ శాఖ ఒప్పందం చేసుకున్నది. సర్ఫస్ స్టేట్ తెలంగాణ గా ఈ రాష్ట్రాన్ని తయారు చేసి, ఇతర రాష్ట్రాలకు కరెంటును అమ్ముకునే స్థాయికి తెలంగాణను తీసుకుపోతాం.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సబ్ క్రిటికల్ టెక్నాలజీతో చేసిన నిర్మాణం వల్ల ప్రజలపై భారం పడి భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది.

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సూపర్ టెక్నాలజీతో కట్టాలని ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా చెప్పినప్పటికీ ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేయడం వల్ల రావలసిన అనుమతులకు ఆలస్యం కావడంతో 20 నెలల్లో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు ఏడు సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పట్టింది. 7290 కోట్ల రూపాయలతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు వ్యయం నిర్మాణం ఆలస్యం కావడం వల్ల 10515.84 కోట్ల రూపాయలకు అంటే 325.24 కోట్లు పెరిగింది.

సబ్ క్రిటికల్ టెక్నాలజీని అవలంబించడం వల్ల ప్రతి సంవత్సరం 177.38 కోట్లు నష్టం. 25 సంవత్సరాల కాలంలో 4,434.50 కోట్లు రాష్ట్రంలోని అన్ని వర్గాల వినియోగదారులు ఆదనపు భారాన్ని భరించడానికి ఆనాటి బిఆర్ఎస్ పాలకుల స్వార్థ బుద్ధి తప్పుడు ఆలోచనలు కొంతమందికి మేలు చేయాలని చేసిన నిర్ణయాలు.

1000 మెగావాట్లవిద్యుత్ కొనుగోలు కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం చత్తీస్గడ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదురుచుకుంది. చతిస్గడ్ సరఫరా చేసే విద్యుత్ కాంట్రాక్టు సామర్థ్యం 1000 మెగావాట్ల కంటే ఎల్లప్పుడూ తక్కువగా ఉండడంతో టీజీ బిస్కములు పీజీ సీఐఎల్ ఉపయోగించని కారిడారుపై 638.50 కోట్ల భారాన్ని మోపాయి.

లాంగ్ టర్మ్ కారిడార్ కు బదులుగా షార్ట్ టర్మ్ కారిడార్ కోసం గత ప్రభుత్వం దరఖాస్తు చేసి ఉంటే ఈ మొత్తం ఆదా అయ్యేది. వెయ్యి మెగా వాట్ల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నప్పటికీ 2000 మెగావాట్ల కారిడార్ ను పొందాలని అప్పటి ప్రభుత్వం డిస్కములను ఆదేశించింది.

అదనంగా వెయ్యి మెగావాట్ల విద్యుత్ సరఫరా కోసం చతిస్గడ్ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో అదనపు 1000 మెగావాట్ల ట్రాన్స్మిషన్ కారిడార్ను వదులుకోవడానికి టిజీ డిస్కొంట్ 2018 ఫిబ్రవరి 15న PGCILను అభ్యర్థించాయి.

PGCIL టీజీ డిస్కం లపై 261.31 కోట్ల రూపాయల రీ లింక్విష్ మెంట్ చార్జీలను విధించింది దీనిని టీజీ డిస్కములు CERC ముందు సవాలు చేశాయి ఆ కేసు ఇప్పటికీ పెండింగ్లో ఉంది.

కారిడార్ యొక్క ఈ ఉపసంహరణ టీజీ డిస్కం లపై 261.31 కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపడమే కాకుండా PGCILతో న్యాయపరమైన వివాదాలను గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల సృష్టించబడ్డాయి.

# టీడీపీ అధికారిక ఖాతా నుంచే మార్ఫింగ్‌లు

- నారా లోకేష్ ఆధ్వర్యంలోనే ఫేక్ పోస్టులు
- మా అధ్యక్షుడిపై పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోవాలా?
- తప్పుడు ప్రచారం చేస్తే మా మనోభావాలు దెబ్బతినవా?
- సీమ రాజాపై చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టుకైనా వెళ్తాం
- తమను అవమానపర్చే విధంగా సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై - గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో వైయస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు

**గుంటూరు,మహానాడు:**

తెలుగుదేశం అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుంచి వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌పై మార్ఫింగ్ ట్వీట్‌తోపాటు, సీమరాజా అనే పేరుతో యూట్యూబ్‌లో తనను, తమ పార్టీ నాయకులను అసభ్యంగా పదజాలంతో దూషిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో రెండు ఫిర్యాదులు చేశారు.

ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులుమోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు వెస్ట్ నియోజకవర్గ ఇన్‌చార్జి నూరి ఫాతిమా, లీగల్ సెల్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. తెలుగుదేశం అధికారిక హ్యాండిల్ నుంచి మా పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌పై చాలా అభ్యంతరకరంగా పోస్టులు పెట్టారంటూ వాటిని చూపారు.

ఈ పోస్టులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ టీడీపీ పోస్టును ట్యాగ్ చేసి ఈ విధంగా మార్ఫింగ్ చేసి మాకు నీతులు చెబుతూ కేసులు పెడుతున్నారు. చంద్రబాబు, లోకేశ్ మీద ఇలాంటి మార్ఫింగ్‌లు చేయలేమా? అని నా అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుంచి చెప్పినా వారు పోస్టును తొలగించలేదు.

యూట్యూబ్‌లో సీమరాజా అనే వ్యక్తి వైయస్సార్‌సీపీ కండువా వేసుకుని మాపై పచ్చి బూతులు మాట్లాడుతున్నాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఏపీ టోల్ గేట్ వద్ద అడ్డంగా దొరికిన సంజన, సుకన్య, అంబటి రాంబాబు.. ఓరేయ్ ఆంబోతు మా పార్టీని మింగబెట్టడానికే కదరా నువ్వు ఉన్నది.

అంటూ థంబ్ నైల్‌తో చేసిన వీడియో చూపించారు.

ఇలాంటివి చేస్తే మా మనోభావాలు దెబ్బ తినతినవా? చంద్రబాబుని విమర్శిస్తే మాత్రం, వారి మనోభావాలు దెబ్బతింటాయా? రెండేళ్ల కిందట పెట్టిన పోస్టులను చూపించి మా కార్యకర్తలను తీసుకొచ్చి నెల



రోజులుగా జైల్లో నిర్బంధిస్తున్నారు.

ఈ సీమరాజా నా మీద మాత్రమే కాదు.. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌తో పాటు, ఆయన సతీమణిని ఉద్దేశించి దుష్ప్రచారం చేస్తూ చేసిన వీడియోలు కూడా ఉన్నాయి. ఇలాంటివి మానుకోవాలని సీమ రాజాకి ఇప్పటికే ఒకసారి చెప్పడం జరిగింది. వాటిని ఆపకపోగా లోకేశ్ ప్రోత్సాహంతో మరింత రెచ్చిపోయి దూషిస్తున్నాడు. అతనిపై పోలీసులు చర్యలు తీసుకునే వరకు పోరాడతాం. లేదంటే అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతాం.

కూటమి పార్టీ కార్యకర్తలు, నాయకులు సోషల్ మీడియాలో మా పార్టీ వారిపై చేస్తున్న దుష్ప్రచారం, మార్ఫింగ్‌పై నవంబరు 17,18, 19 తేదీల్లో పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగింది. కానీ ఇప్పటికీ ఏ ఒక్కరిపైనా కేసు నమోదు చేయలేదు సరికదా.. కనీసం నోటీసులు కూడా ఇచ్చిన దాఖలాలు లేవు.

మేం ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేశారో లేదో కూడా తెలియదు. కాదంటే మేం చేసిన ఫిర్యాదులు అవాస్తవమని పోలీసులు చెప్పాలి. నిజమైతే కేసులు నమోదు చేయాలి. అంతే కానీ, ఏదీ చేయకుండా పోలీసులు కాలయాపన చేయడం తగదు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించకుండా నిష్పక్షపాతంగా పని చేయాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 07, డిసెంబర్ 2024 ‖



## మన దేశం చిత్రానికి 75 సంవత్సరాలు

నటరత్న పద్మశ్రీ డా. యన్.టి. రామారావు నటించిన ప్రప్రథమ చిత్రం “మన దేశం” 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా డిసెంబర్ 14వ తేదిన విజయవాడలో ఒక వేడుకను చేయుటకు నిర్ణయించడమైనది. ఆ వేడుక ఏర్పాట్లను గురించి చర్చించుటకు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి హైదరాబాద్ కార్యాలయంలో 04-12-2024వ తేదిన సాయంత్రం 4 గంటలకు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణా స్టేట్ చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్



ఫెడరేషన్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్, తెలుగు సినీ దర్శకుల సంఘం ప్రతినిధి అందరూ కలిసి పై వేడుకను గురించి వివరముగా చర్చించడం జరిగినది. ఈ వేడుకకు సినీ ప్రదర్శకులు, సినీ పంపిణీదారులు, సినీ నిర్మాతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనుటకు నిర్ణయించడమైనది.





## కల్కిని టచ్ చేస్తాడా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2: ది రూల్ భారీ అంచనాలతో విడుదలై ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేవలం ఇండియాలోనే కాకుండా ఓవర్సీస్ మార్కెట్ లో కూడా ముందుగానే మాంచి హైప్ క్రియేట్ చేసుకుంది. ఇక అమెరికాలో కూడా గట్టిగానే విడుదల చేశారు. ఇక బుకింగ్స్ ఓపెన్ అయిన కొద్దిసేపటి హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. అయితే ఫైనల్ గా చూసుకుంటే మాత్రం అమెరికాలో ఈ సినిమా కలెక్షన్లు ఆశించిన స్థాయికి చేరుకోలేకపోయాయి. ప్రత్యేకించి, కల్కి 2898 ఏడీ మూవీ డే 1 కలెక్షన్లను అధిగమించాలని భావించినా, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యం కాలేదు. అమెరికాలో ప్రీమియర్ షోలు, డే 1 కలెక్షన్ల లెక్క ఇంకా పూర్తిగా తేల్చకపోయినప్పటికీ, ప్రస్తుత ట్రెండ్ చూస్తే తెలుగు వెర్షన్ కలెక్షన్లు కల్కి చిత్రానికి తక్కువగానే ఉన్నాయని స్పష్టమవుతోంది. మొదటి రోజున పుష్ప 2 తెలుగు వెర్షన్ సుమారు %ඞ800ని% వసూలు చేయగలదని అంచనా. అదే సమయంలో హిందీ వెర్షన్ $250k పైగా వసూలు చేస్తూ, మొత్తం మొదటి రోజు గ్రాస్ %ඞ%1.1 మిలియన్‌ను చేరుకుంది. ఇదే సమయంలో, కల్కి 2898 ఏడీ తెలుగు వెర్షన్ మొదటి రోజునే %ඞ%1.35 మిలియన్ గ్రాస్‌ను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. కల్కితో పోలిస్తే పుష్ప 2 కలెక్షన్లు అంతగా ప్రభావితం చేయలేకపోయాయి. అయితే, పుష్ప 2కు హిందీ వెర్షన్ నుంచి వచ్చిన ఆదరణ విశేషం. ఉత్తరాదిలోనే కాకుండా అమెరికాలో కూడా హిందీ వెర్షన్‌కు మంచి స్పందన లభించింది. మొత్తంగా పుష్ప 2 తొలి రోజు ప్రీమియర్ షోలు, డే 1 కలిపి సుమారు %ඞ%3.7 నుంచి %ඞ%4 మిలియన్ వరకు వసూలు చేసే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కానీ ఇదే సమయంలో కల్కి 2898 ఏడీ మొత్తం %ඞ%5.5 మిలియన్ డే 1 కలెక్షన్లతో టాప్ లిస్టులో ఉంది. పుష్ప 2కు హిందీ వెర్షన్ బలంగా నిలిచినా, తెలుగు వెర్షన్ కలెక్షన్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం షాకింగ్ అనే చెప్పాలి. ఈ మధ్యకాలంలో తెలుగు సినిమాలపై అమెరికాలో భారీ హైప్ ఉన్నా, ప్రేక్షకుల ఆదరణ పూర్తిగా పొందడంలో పుష్ప 2 మాత్రం కొంత వెనుకబడి ఉంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే, రాబోయే రోజుల్లో కలెక్షన్లు మరింత మెరుగుపడతాయా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. హిందీ మార్కెట్ పుష్ప 2కు మద్దతుగా నిలుస్తోంది, అలాగే తెలుగు వెర్షన్‌లో ఆడియన్స్ రిస్పాన్స్ మెరుగుపడితే, భవిష్యత్తులో మంచి కలెక్షన్లు సాధించడం సాధ్యమే.

## రామ్ కొత్త చిత్రం రెగ్యులర్ షూటింగ్

ఉస్తాద్ రామ్ పోతినేని వెర్సటైల్ యాక్టర్. క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటికప్పుడు డిఫరెన్స్ చూపించే హీరో. ఇప్పుడు మరో కొత్త లుక్, క్యారెక్టర్‌తో హీరోగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన కథానాయకుడిగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న సినిమా హీరో క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమా హీరోగా రామ్ 22వది. ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. ఈ రోజు ఆయన క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు.

‘మీకు సుపరిచితుడు... మీలో ఒకడు... మీ సాగర్’ అంటూ రామ్ పాత్రను పరిచయం చేశారు దర్శకుడు మహేష్ బాబు. రామ్ క్యారెక్టర్ లుక్ చూస్తే... వింటేజ్ ఫీలింగ్ కలుగుతుంది. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్ అండ్ క్లీన్ షేవ్, అన్నిటికి మించి రామ్ ముఖంలో నవ్వు... ఫస్ట్ లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోంది.



## సమంతను వెనక్కునెట్టిన శోభిత

మోస్ట్ పాపులర్ నటీమణుల జాబితాలో శోభిత ధూళిపాళ ప్రముఖ నటిగా నిలిచారు. గతంలో సమంతనే ముందు ఉండేది అలాంటిది సమంతను వెనక్కి నెట్టారు. ప్రముఖ ఎంటర్ టైన్ మెంట్ పోర్టల్ ఐఎండీబీ విడుదల చేసిన జాబితాలో శోభిత ఐదో స్థానంలో ఉండగా సమంత ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఈ ఏడాది ‘బ్యాడ్ న్యూజ్’, ‘లైలా మజ్ను’ రీరిలీజ్ ‘భూల్ భులయ్యా 3’ సినిమాలు విడుదలైన నేపథ్యంలో త్రిప్తి డిమ్రీ ఈ జాబితాలో టాపర్ గా ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 250 మిలియన్ సందర్శకుల వాస్తవ వీక్షణల ఆధారంగా ఈ ర్యాంకింగ్స్ ఇచ్చినట్లు ఐఎండీబీ వెల్లడించింది.

ఈ జాబితాలో రెండో స్థానంలో దీపికా పదుకొణే, మూడో స్థానంలో ఇషాన్ ఖత్తర్, నాలుగో స్థానంలో షారుక్ ఖాన్ నిలిచారు. ఐదో స్థానంలో శోభిత ధూళిపాళ ఉన్నారు.

చైతూతో పెళ్లితో పాటు ఆమె నటించిన మంకీ మ్యాన్ విడుదల సందర్భంగా నెటిజన్లు ఆమె కోసం ఎక్కువగా సెర్చ్ చేశారని ఐఎండీబీ వెల్లడించింది. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా శార్వరీ, ఐశ్వర్య రాయ్ ఉండగా ఎనిమిదో ర్యాంక్ ను సమంత దక్కించుకున్నారు.







## ఇస్మార్ట్ అందాలు

‘నన్ను దోచుకుందువటే’ సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. ఈ అమ్మడు తెలుగులో ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. మొదటి సినిమాతో నటిగా మంచి పేరు సొంతం చేసుకున్న నభా ఆ తర్వాత సినిమాల్లో అందాల ఆరబోత చేయడం ద్వారా గ్లామర్‌తో మెప్పించింది. మొత్తానికి ఈ అమ్మడు టాలీవుడ్‌లో మంచి కమర్షియల్ హీరోయిన్‌గా నిలిచింది. ఈ అమ్మడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో చేసిన ఇస్మార్ట్ శంకర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరింతగా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ కరోనా వల్ల ఆ సినిమా హిట్‌ను నభా క్యాష్ చేసుకుని మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత పెద్దగా సినిమాల్లో కనిపించని నభా నటేష్ మళ్లీ బిజీ అయ్యింది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ఈ ఏడాది డార్లింగ్ అనే వెబ్ కంటెంట్‌తో ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ వచ్చే ఏడాదిలో రెండు మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈ అమ్మడు సినిమా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. రెగ్యులర్‌గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. అందాల నభా నటేష్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెడ్ డ్రెస్‌లో నభా థైస్ అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో తో మతి పోగొడుతోంది. కవ్వించే ఆ చూపులకు ఎంతటి వారు అయినా మతి పోయి కింద పడిపోవాల్సిందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. సోషల్ మీడియాలో మరోసారి ముద్దుగుమ్మ నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ కావడం జరిగింది.

ఇంతటి అందగత్తెకు ఆఫర్లు ఆశించిన స్థాయిలో రాకపోవడం విడ్డూరంగా ఉందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు లో ఇప్పటి వరకు నభా నటేష్ నన్ను దోచుకుందువటే, అదుగో, ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో సినిమాలు చేసింది. ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న స్వయంభూ సినిమాలోనూ నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగులో ఈమెకు నటిగా, అందాల ఆరబోత విషయంలో పాజిటివ్ మార్కులు దక్కాయి. కానీ లక్ కలిసి రాపోవడంతో ఆఫర్లు అంతంత మాత్రంగానే వస్తున్నాయి. ముందు ముందు అయినా ఈ అమ్మడికి మంచి ఆఫర్లు దక్కుతాయా అనేది చూడాలి.

## అఖిల్, జైనాబ్ పెళ్ళి డేట్ ఫిక్స్

అక్కినేని నాగచైతన్య- శోభిత జంట వివాహం ఇటీవల రెగ్యులర్ గా మీడియా హెడ్ లైన్స్ లో నిలిచిన టాపిక్. ఇంతలోనే అక్కినేని అఖిల్- జైనాబ్ రావ్ జీ జంట పెళ్లి గురించి అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ జంట నిశ్చితార్థం ఇప్పటికే పూర్తయింది. త్వరలోనే వివాహ తేదీ గురించిన అధికారిక ప్రకటన వెలువడుతుందని అంతా ఆసక్తిగా వేచి చూస్తున్నారు. అవన్నీ అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఇప్పుడు మరో కొత్త ఫోటోగ్రాఫ్ వెబ్ లో వైరల్ గా మారుతోంది. ఈ ఫోటోకి క్యాప్షన్ ఇది. అఖిల్- రావ్ జీ జంట ఈ ఫోటోగ్రాఫ్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. దీనికి ఫ్యాన్స్ నుంచి రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. జంట బావుంది.. పెళ్లి తేదీ ఖరారైందా? అంటూ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి అఖిల్ పెళ్లి కూడా నాగచైతన్య పెళ్లితో పాటు ఒకే వేదిక పై జరుగుతుందని ప్రచారమైంది. కానీ అది నిజం కాదని ప్రూవ్ అయింది. సో - చై పెళ్లి ఈనెల 4న అన్నపూర్ణ స్టూడియోస్ లో వైభవంగా జరిగింది. ఈ పెళ్లికి సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వైరల్ అయ్యాయి. అక్కినేని అఖిల్ విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేస్తున్నాడా? లేక ఇంకేదైనానా? అన్నదానికి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. నాగార్జున నుంచి తదుపరి పెద్ద ప్రకటన వస్తుందని అభిమానులు వేచి చూస్తున్నారు.





## ‘జాట్’ టీజర్ రిలీజ్

బాలీవుడ్ సూపర్ స్టార్ సన్నీ డియోల్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ ‘జాట్’ కోసం మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో ఫస్ట్ టైం కొలాబరేట్ అయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై ఎక్సయిట్మెంట్ మరింతగా పెంచింది. టీజర్ రెండు పాత్రల మధ్య సాగే డైలాగ్ తో ప్రారంభమవుతుంది, వారిలో ఒకరు పోలీసు ఆఫీసర్. డైలాగ్ హీరో నటోరియస్ నేచర్, శత్రువులను భయపెట్టే విధ్వంస మార్గాన్ని తెలియజేస్తోంది. విలన్స్ చేతులు, కాళ్లను గొలుసులతో కట్టి ఉంచిన సన్నీ డియోల్ క్యారెక్టర్ ఇంటెన్స్ ఇంట్రడక్షన్ ని ప్రజెంట్ చేస్తోంది. టీజర్‌లోని చాలా మూమెంట్స్ సన్నీ డియోల్ ఫిజిక్ ప్రజెన్స్, ఇంటెన్స్ క్యారెక్టర్ గురించి తెలియజేస్తున్నాయి. మ్యాసీవ్ ఫ్యాన్ ని ఉపయోగించి ఫైట్ సీక్వెన్స్ అదిరిపోయింది. రణదీప్ హుడాను మెయిన్ విలన్ గా పరిచయం చేయడంతో టీజర్ థ్రిల్లింగ్ నోట్‌తో ముగిసింది. రాపిడ్-ఫైర్ యాక్షన్, స్టన్నింగ్ విజువల్స్‌తో టీజర్ రోలర్-కోస్టర్ రైడ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ప్రతి సన్నివేశంతో ఆడియన్స్ ని సీట్ ఎడ్జ్ న ఉంచుతుంది. గ్లింప్స్ సూచించినట్లుగా, సన్నీ డియోల్, రణదీప్ హుడా మధ్య ఇంటెన్స్ పేస్ ఆఫ్ మెయిన్ హైలైట్‌లలో ఒకటి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144